# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 64 | మంగళవారం 04-03-2025 | పేజీలు : 12 | వెల-6



# ఇక డిజిటల్ ఏపీ!

**ప్రజల్లో డిజిటల్ అక్షరాస్యత పెంచాలి.. కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలి**
**వాట్సాప్ గవర్నెన్స్‌పైనా అవగాహన కల్పించాలి.. ఫిర్యాదులు, అర్జీలు కూడా వాట్సాపలో స్వీకరణ.. ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు**
**అన్న క్యాంటీన్లపై 90% సంతృప్తి.. సీఎంకు వివరించిన అధికారులు**



రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ డిజిటల్ అక్షరాస్యుడిగా మారేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇలా చేయడం ద్వారా రాష్ట్రాన్ని డిజిటల్ ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేయాలని సూచించారు. ఈ దిశగా అధికారులు కూడా క ృషి చేయాలని ఆదేశించారు. డిజిటల్ అక్షరాస్యత పెరిగితే.. వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగించడమూ పెరుగుతుందని సీఎం చెప్పారు. పీపుల్స్ పర్సెప్షన్, ఆర్టీజీఎసపై సోమవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించడంతో పాటు.. ప్రజల నుంచి ఫిర్యాదులు, అర్జీలు స్వీకరిస్తామని ఈ సందరరేగా ప్రకటించారు. ఈ సదుపాయం గురించి ప్రజలకు వివరించాలన్నారు. నిరక్షరాస్యులు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా తమ ఫిర్యాదులు ప్రభుత్వానికి పంపేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

-మిగతా2లో

## ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను నెం.1గా తీర్చిదిద్దుతాం

**లెర్నింగ్ ఎక్సలెన్స్, జీవో 117 రద్దుపై ఎమ్మెల్యేలతో మంత్రి లోకేశ్ సమావేశం**
**చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని వెల్లడి**
**గత పాలకుల వైఫల్యాన్ని అసర్ నివేదిక తేటతెల్లం చేసిందని విమర్శలు**

-మిగతా2లో



అభ్యసన ఫలితాలే లక్ష్యంగా పాఠశాల విద్యలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఉండవల్లి నివాసంలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఏపీ (లీప్), జీవో 117 రద్దు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై కూటమి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ 3 గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందరరేగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యావ్యవస్థలో సమూలన ప్రక్షాళన చేసి,

## వైసీపీ అరాచకాలతో ఆర్థిక విధ్వంసం

### శాసన సభలో పలువురు ఎమ్మెల్యేల ధ్వజం

గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వ అరాచక, విధ్వంస పాలనతో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని శాసనసభలో పలువురు ఎమ్మెల్యేలు విమర్శించారు. దోచుకోవడం.. దాచుకోవడం అనే విధానాన్ని రాజకీయాల్లో ప్రవేశ పెట్టిన ఘనత జగన్‌కే దక్కుతుందని నిప్పులు చెరిగారు. సోమవారం శాసనసభలో బడ్జెట్‌పై చర్చలో పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ దుర్మార్గ పాలనపై విరుచుకుపడ్డారు. ఆర్థికంగా కుదేలైపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు.

**అప్పట్లో అసెంబ్లీ కీర్తి మసకబారింది: బుద్ధప్రసాద్**

జగన్ పాలనలో శాసనసభ కీర్తిప్రతిష్టలు మసకబారాయని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. బూతులు మాట్లాడి సభను భ్రష్టు పట్టించారని చెప్పారు



-మిగతా2లో

# విజయవాడలో నీటి విమానాశ్రయం

**సీప్లేన్ ప్రాజెక్టులో ప్రకాశం బ్యారేజీ వద్ద ఏర్పాటు**
**20 కోట్ల వ్యయంతో ఏఏఐ అంచనాలు**
**హైదరాబాద్-ప్రకాశం బ్యారేజీ మార్గంలో బిడ్ల స్వీకరణ!**

వివరాలు 2లో



## వల్లభనేని వంశీకి మరోసారి రిమాండ్ పొడిగింపు

**ఈనెల 17 వరకు వంశీ రిమాండ్ పొడిగింపు**
**సీఐడీ పీటీ వారెంట్ పై విచారణ జరిపిన కోర్టు**
**రేపు తీర్పును వెలువరించే అవకాశం**

-మిగతా2లో

సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశారనే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత వల్లభనేని వంశీ రిమాండ్ ను విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు మరోసారి పొడిగించింది. ఈనెల 17 వరకు రిమాండ్ ను



# తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరాలొద్దు

**ఎన్డీయే భాగస్వామిగా వేగంగా అనుమతులు ఇప్పించండి**
**అప్పటి వరకూ ఏపీ ప్రాజెక్టులపై అభ్యంతరాలు తెలుపుతాం**
**ఏపీ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టీకరణ**
**గోదావరిలో నికర జలాల కేటాయింపులు జరగనప్పుడు అదనపు జలాలను వినియోగించుకుంటామనడం సరికాదు**
**లెక్కలు తేలేది పూర్తిస్థాయి కేటాయింపులు జరిగిన తర్వాతే..**
**గతంలో జరిగిన పొరపాటు వల్ల తెలంగాణకు అన్యాయం**
**గోదావరిలో తెలంగాణ నికర వాటా తేల్చాల్సిందే: సీఎం**
**పాలమూరు, సీతారామ, సమ్మక్క బ్యారేజీకి అనుమతులివ్వండి**
**కృష్ణా? జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధ వాటా కేటాయించండి**
**కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి వినతి**



"తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న ఏపీ సర్కారు కేంద్రంతో మాట్లాడి తెలంగాణ ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇప్పించాలి. తెలంగాణకు నీటి కేటాయింపులు జరగకుండా, రాష్ట్ర ప్రాజెక్టుల భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉన్నంత వరకూ వరద జలాలపై ఏపీ ప్రాజెక్టులకు అభ్యంతరం తెలుపుతాం. ఈ విషయంలో ఎటువంటి శషభిషలకు తావులేదు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గోదావరిపై తెలంగాణ నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనుమతులన్నీ వచ్చిన తర్వాత మిగతా వాటిపై ఏ నిర?యం తీసుకున్నా తెలంగాణ ప్రభుత్వానికి అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులన్నీ వచ్చిన తర్వాతే ఏపీ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం దాదాపు గంటపాటు సమావేశమయ్యారు.

-మిగతా2లో



# ఇక డిజిటల్ ఏపీ!

దీనికోసం ప్రజలందరూ వాట్సాప్ గవర్నెన్స్ సులభంగా ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని, జిల్లా కలెక్టర్లందరూ ఈ బాధ్యతలను తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ స్థాయిలో కూడా వాట్సాప్ సేవలు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాలు, సచివాలయ సిబ్బంది ద్వారా ఆయా ప్రాంతాల్లో దీని గురించి ప్రజల్లో అవగాహన పెంచాలని చెప్పారు. డేటా లేక్ అనుసంధాన ప్రక్రియ కూడా వేగవంతంగా జరగాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వం నుంచి ఏ సేవ కావాలన్నా అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా కేవలం తమ ఫోనులో వా ట్సాప్ ద్వారా సేవలు పొందే అవకాశాన్ని ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కల్పిస్తోందన్నారు.

**అన్న క్యాంటీన్‌లలో భోజనం భేష్**

అన్న క్యాంటీన్‌లలో భోజనం చాలా బాగుందన్న ఫీడ్‌బ్యాక్ వస్తోందని.. క్యాంటీన్‌లలో తింటున్నవారు సంత ృప్తి చెందుతున్నారని సీఎం చంద్రబాబుకు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అన్న క్యాంటీన్ నిర్వహణపై 90 శాతం మంది సంత ృప్తి వ్యక్తం చేశారని వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు పి.నారాయణ, కింజరాపు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎం ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈవో మాధురి తదితరులు పాల్గొన్నారు.

**నెలాఖరుకు 350 సేవలు**

ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 200 సేవలు అందిస్తున్నామని.. ఈ నెలాఖరుకు మరో 150 సేవలు అందబాటులోకి తీసుకువస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆర్టీజీఎస్ కార్యదర్శి కాటంనేని భాస్కర్ వివరించారు. ఈ నెలాఖరుకు మొత్తంగా 350 సేవలు, అనంతరం మొత్తంగా 500 సేవలకు విస్తరిస్తామని భాస్కర్ వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను పెద్దఎత్తున ఉపయోగించి "వన్ స్టేట్.. వన్ యాప్" విధానంలో ప్రజలందరికీ ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు.

# తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరాలొద్దు

అనంతరం, మీడియాతో మాట్లాడారు. ఇటీవలే ప్రధాని మోదీని కలిసి గోదావరిపై ప్రాజెక్టులు, జలాల అనుసంధానం తదితర అంశాలపై వివరించాననే విషయాన్ని కేంద్ర మంత్రి ద ృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. "క ృషా? నదీ పరీవాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే 30 శాతం మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. అందుకే, క ృషా? జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలి" అని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. క ృషా? జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని కోరారు. తెలంగాణ వాటా నికర జలాలను తేల్చిన తర్వాతే గోదావరిపై ఏపీ నిర్మిస్తున్న ప్రాజెక్టులపై నిర?యం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. క ృషా? పరీవాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కేఆర్‌ఎంబీ పక్షపాత ధోరణితో ఏపీకి 66 శాతం, తెలంగాణకు 34 శాతం నీటిని కేటాయించిందని, ఫలితంగా, అనేక సంవత్సరాలుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం తమకు కేటాయించిన మొత్తానికి మించి నీటిని ఏపీ తరలించుకుపోతోందని ఆరోపించారు. ఇకపై ఏపీ తనకు కేటాయించిన వాటాకు మించి క ృషా? నీటిని తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. క ృషా? ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలిమెట్రీ యంత్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని పునరుద్ఘాటించారు. "పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించాం. అయినా, అనుమతులు ఇవ్వడానికి ఆలస్యం చేస్తున్నారు. అలాగే, సీతారామ ఎత్తిపోతలు, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు కూడా అనుమతులు ఇవ్వలేదు. కానీ, న్యాయస్థానాల పరిధిలో ఉన్న అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారు. సీతారామ, సమ్మక్క సాగర్‌లకు సీడబ్ల్యూసీ, సాంకేతిక సలహా మండలి అనుమతులు ఇప్పించాలి" అని కోరారు. పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం బనకచర్ల పథకానికి రూపకల్పన చేసిందని, దీనికి సీడబ్ల్యూసీ, జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ అనుమతుల్లేవని తెలిపారు. అపెక్స్ కౌన్సిల్లోనూ దీనిపై ఎటువంటి చర్చ జరగలేదని గుర్తు చేశారు. గోదావరిలో తెలంగాణ నికర జలాల వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి తేల్చి చెప్పారు. పాలమూరు, సీతారామ, మొడికుంటవాగు, చనాఖా కొరటా, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు ఏఐబీపీ కింద ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

**అదనపు జలాలను వాడుకుంటామనడం సరికాదు** సమ్మక్క సాగర్, సీతారామ సహా ఇతర ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదని, అలాంటప్పుడు గోదావరిలో అదనపు నీళ్లున్నాయని, సముద్రంలో కలిసే ఆ నీళ్లను ఉపయోగించుకుంటామని ఆంధ్రప్రదేశ్ చెప్పడం సరికాదని సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. "తెలంగాణలో శాశ్వత ప్రాజెక్టులకు పూర్తిస్థాయి కేటాయింపులు జరిగిన తర్వాతే.. వరద జలాలు ఉన్నాయా? లేదా అనేది లెక్క తేలుతుంది. గోదావరిపై నిర్మిస్తున్న తెలంగాణ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాతే ఇతర ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. సమ్మక్క బరాజ్, సీతారామ ప్రాజెక్టులకు సీడబ్ల్యూసీ తుది అనుమతి రాలేదు. వాటిపై ఏపీ అభ్యంతరాలు చెబుతోంది. సముద్రంలో కలుస్తున్న గోదావరి వరద జలాలను బనకచర్ల ద్వారా క ృషా? బేసిన్‌కు తరలిస్తామని చెబుతోంది. అలాంటప్పుడు తెలంగాణ ప్రాజెక్టులపై ఎందుకు అభ్యంతరాలు చెబుతోంది" అని ప్రశ్నించారు. గతంలో జరిగిన పొరపాటు కారణంగా క ృషా? జలాల్లోని 811 టీఎంసీల్లో ఏపీ 512 టీఎంసీలు వినియోగిస్తుంటే.. తెలంగాణ కేవలం 299 టీఎంసీలకే పరిమితమైందని, తెలంగాణ ప్రాజెక్టులు పూర్తికాకపోవడమే దీనికి ప్రధాన కారణమని చెప్పారు. గోదావరి వరద జలాల లెక్క తేలిన తర్వాత తమ ప్రాజెక్టులకు సంబంధించి ఏపీ డీపీఆర్‌లు ఇవ్వాలని, వాటిపై చర్చ జరిపి తమ అభ్యంతరాలను చెబుతామని తెలిపారు. క ృషా? నది విషయంలో ఏ సమస్యనైతే ఎదుర్కొంటున్నామో, అలాంటి సమస్యనే గోదావరి విషయంలోనూ ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా లేమని తేల్చి చెప్పారు.

**నేటి నుంచి మీనాక్షి సమీక్షలు** హైదరాబాద్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పరిస్థితిపై అవగాహన, పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసేందుకు మంగళవారం నుంచి లోక్ సభ నియోజకవర్గాల వారీగా పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సమీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా గాంధీభవన్‌లో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మెదక్, సాయంత్రం 5 గంటలకు మల్కాజ్‌గిరి నాయకులతో ఆమె భేటీ కానున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు కరీంనగర్, మధ్యాహ్నం 2 గంటలకు ఆదిలాబాద్, సాయంత్రం 5 గంటలకు పెద్దపల్లి నేతలతో భేటీ కానున్నారు.

**ఏపీకి అడ్డుకట్ట వేయాలి: మంత్రి ఉత్తమ్** క ృషా? జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, నీటి తరలింపుపై కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరామని, తప్పకుండా జోక్యం చేసుకుంటామని సీఆర్ పాటిల్ హామీ ఇచ్చారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. సాగర్ కుడి కాల్వ ద్వారా ఏపీ తీసుకెళుతున్న 10 వేల క్యూసెక్కుల నీటిని 5 వేల క్యూసెక్కులకు తగ్గించాలని కోరామని, ఇందుకు కూడా అంగీకరించారని తెలిపారు. "బనకచర్ల ప్రాజెక్టు కోసం ఏపీ సీఎం చంద్రబాబు ప్రతిపాదన పెట్టారు. దానిపై మేం అభ్యంతరం తెలిపాం. ప్రాజెక్టుపై కేంద్రం ఎటువంటి నిర?యం తీసుకోలేదు. మాకు ఫీజిబులిటీ, డీపీఆర్ వంటివేమీ రాలేదని, ఎలాంటి నిర?యం తీసుకోలేదని కేంద్ర మంత్రి తెలిపారు" అని వివరించారు. 811 టీఎంసీల క ృషా? జలాల్లో తెలంగాణకే ఎక్కువ వాటా ఉండాలని కోరామని, పాలమూరు, సీతారామ, సమ్మక్క సాగర్ నీటి కేటాయింపులను త్వరగా పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు. కాళేశ్వరం బరాజ్‌లు కుప్పకూలడానికి సంబంధించి ఎన్డీఎసఏ విచారణ జరుగుతోందని, దీనిపై త్వరగా నివేదిక తమకు ఇవ్వాలని కోరామని, దాని ఆధారంగానే ముందుకు వెళ్లాలని నిర?యించామని స్పష్టం చేశామని వివరించారు. అన్నింటికీ కేంద్రం మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. సమావేశంలో నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, కేంద్ర జలశక్తి కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓఅండ్ఎం) విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను నెం.1గా తీర్చిదిద్దుతాం

దేశంలోనే ఏపీ విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయానికి అనుగుణంగా తాను విద్యాశాఖ మంత్రిగా సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను నెం.1గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, తద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించవచ్చని తెలిపారు. విద్యావ్యవస్థ కోట్లాదిమంది జీవితాలపై ప్రభావాన్ని చూపుతుందన్నారు. యువగళం పాదయాత్ర చేస్తున్న సమయంలో జీవో 117 దుష్పరిణామాల గురించి అనేక మంది నాయకులు తమ ద ృష్టికి తెచ్చారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం కారణంగా గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని చెప్పారు. వారంతా ప్రైవేటు స్కూళ్ల వైపు మళ్లారని తెలిపారు. గత పాలకుల వైఫల్యాన్ని అసర్ నివేదిక తేటతెల్లం చేసిందని చెప్పారు.

**జాతీయ సగటు కంటే క్షీణత** 2024 నివేదిక నైపుణ్యాలలో క్షీణతను తెలియజేస్తుంది. 8వ తరగతి విద్యార్థుల్లో 55% మంది విద్యార్థులు కనీసం భాగహారం చేయలేకపోతున్నారు. 10వ తరగతిలో గ్రేడ్-3 విద్యార్థుల్లో 9 మందికి ప్రాథమిక సంఖ్యా నైపుణ్యాలు కూడా లేవు. పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (%ా+×%) 2021-22 నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ విద్య శిక్షణ డొమైన్‌లో 60 పాయింట్లు సాధించింది. ఇది పెద్ద రాష్ట్రాల సగటు 66 కంటే తక్కువ. గత ప్రభుత్వ పొరపాటును సరిదిద్దేందుకే జీవో 117రద్దు గత ప్రభుత్వం చేసిన పొరపాటును సరిదిద్దేందుకు జీవో 117ను రద్దు చేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. పాఠశాల విద్యలో ఫీజు రీఎంబర్స్ మెంట్, స్కూల్ బ్యాగ్స్, గుడ్లు, చిక్కీలకు రూ.4,300 కోట్లకు పైగా బకాయిలు పెట్టారు. ఎటువంటి ముందస్తు వ్యూహం లేకుండా సీబీసీబీఎస్‌ఈ, ఐబీల పేరుతో హడావిడి చేశారు. సీబీఎస్‌ఈ విధానం ప్రవేశపెట్టిన పాఠశాలల విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వహిస్తే 90 శాతం మంది విద్యార్థులు ఫెయిలయ్యారు.

ఐబీ నివేదిక పేరుతోనే రూ.5 కోట్లు దుర్వినియోగం చేశారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ క ృతికా శుక్లా, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్ మెంట్ ఎండి గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అరాచకాలతో ఆర్థిక విధ్వంసం

. ఆనాటి సభలో పరిస్థితులను చూసి చలించిపోయిన చంద్రబాబు "ఈ కౌరవ సభలో ఉండలేను..

మళ్లీ గౌరవ సభలోనే సగౌరవంగా అడుగు పెడతాను" అని ప్రతిజ్ఞ చేసి సభ నుంచి వెళ్లిపోయారని గతాన్ని గుర్తు చేశారు. చంద్రబాబును రాష్ట్ర ప్రజలు ఆదరించి.. ఎన్నికల్లో గొప్ప తీర్పు చెప్పారని మండలి అన్నారు. ఇప్పుడు శాసనసభలో ప్రతిపక్షమే లేకుండా పోవడం బాధాకరమేనన్నారు. సభలో తమకు ప్రతిపక్ష హోదా కల్పించాలని అడుగుతున్న జగన్ శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున 11 మంది ఎమ్మెల్యేలతో వచ్చి.. గవర్నర్ ప్రసంగిస్తున్నప్పుడు 11 నిమిషాలపాటు ఎలాంటి అరాచకం స ృష్టించారో రాష్ట్ర ప్రజలందరూ చూశారని గుర్తు చేశారు. వైసీపీ నేతలకు మొండితనం, మూర?త్వం ఇంకా వదలకపోవడం దురద ృష్టకరమని వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వ నియంత ృత్వ పాలనలో భాషా ప్రయుక్త రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు మాధ్యమాన్నే తొలగించి మాత ృభాషను అవమాన పరిచారని మండిపడ్డారు.

**కన్నతల్లికే నచ్చని కొడుకు: యార్లగడ్డ**

జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదని ఎన్నికలకు ఆరు నెలల ముందే తాను చెప్పానని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. కన్నతల్లికే నచ్చని కొడుకు రాష్ట్ర ప్రజలకు ఎలా నచ్చుతాడని ఆయన ప్రశ్నించారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించి సంక్షేమ పథకాలకు కేటాయించిన నిధులను దారి మళ్లించిందన్నారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి విమర్శించా రు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం అభివ ృద్ధికి తూట్లు పొడిచిందని విమర్శించారు. కాగా.. శాసనసభ సమావేశాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు సమస్యలను ఏకరువు పెట్టారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కోరారు.



**మదనపల్లె భూ మాఫియాపై టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చెయ్యాలి**

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మదనపల్లెలో భూ మాఫియా వైసీపీ ప్రభుత్వంలో రెచ్చిపోయిందని, ఇప్పటికీ కొనసాగుతున్న అక్రమాల కట్టడికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి అదుపు చేయాలని ఎమ్మెల్యే షాజహాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పొరుగు రాష్ట్రాలైన కరా?టక, తమిళనాడు రాజధానులు బెంగళూరు, చెన్నై 200 కి.మీ. నుంచి 220 కి.మీ.లోపు ఉండటంతో స్థిరాస్తి ధరలు పెరిగి భూ అక్రమాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు.

# విజయవాడలో నీటి విమానాశ్రయం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిషా'త్మక భావిస్తున్న సీ ప్లేన్ ప్రాజెక్టులో భాగంగా విజయవాడలో నీటి విమానాశ్రయం (వాటర్ ఏరోడ్రోమ్) ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. ప్రకాశం బ్యారే జీ వద్ద రూ.20 కోట్లతో వాటర్ ఏరో డ్రోమ్ ఏర్పాటుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అంచనాలు రూపొందించింది. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఆర్‌సీఎస్ ఉడాన్ 3.1 పథకంలో భాగంగా దీన్ని నిర్మించనున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద దీన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలన్న అంశంపై ఇటీవలే ఏఏఐ అధికారులు వచ్చి పరిశీలన చేశారు. హైదరాబాద్ – ప్రకాశం బ్యారేజీ – హైదరాబాద్ మార్గంలో సీ ప్లేన్లను నడిపేందుకు కొన్ని బిడ్లు కూడా వచ్చినట్టు తెలిసింది. కేంద్ర పౌర విమానయాన శాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)కు చెందిన అధికారులు ఇటీవలే ప్రకాశం బ్యారేజీని సందర్శించారు. దీని ఏర్పాటుకయ్యే రూ.20 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించనున్న నేపథ్యంలో దీంతో పాటు అదనంగా అయ్యే వ్యయాన్ని తిరిగి చెల్లించాలని, ఉడాన్ పథకాన్ని ఈ ఏడాది ఆగస్టు వరకు పొడిగించాలని అధికారులు కేంద్ర బ ృందాన్ని కోరారు.

# వల్లభనేని వంశీకి మరోసారి రిమాండ్ పొడిగింపు

పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వంశీపై సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్ ను కోర్టు విచారించింది. కేసు విచారణ సందరరేగా వంశీని కోర్టు వర్చువల్ గా విచారించింది. దీనిపై కోర్టు రేపు తీర్పును వెలువరించే అవకాశం ఉంది. దీంతో పాటు బ్యారక్ మార్చాలంటూ వంశీ వేసిన పిటిషన్ ను కూడా కోర్టు విచారించింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

# గ్రీన్ హైడ్రో గ్లోబల్ హబ్‌గా ఏపీ



**తిరుపతి జిల్లా ఏర్పేడులో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ప్రారంభం**

**వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం.. వెయ్యి కోట్లతో ప్లాంట్ ఏర్పాటు**

**స్థానికంగా 2 వేల మందికి ఉపాధి**

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్.. ప్రపంచ కేంద్రంగా మారనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సోమవారం ఆయన తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పాగాలి గ్రామ సమీపంలోని రాక్‌మెన్ ఇండస్ట్రీసలో హీరో ఫ్యూచర్ ఎనర్జిస్ సంస్థ ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ఉండవల్లి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. స్వరా?ంధ్ర విజన్-2047లో భాగంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చే లక్ష్యానికి ఇది తొలి అడుగవుతుందని ఈ సందరరేగా సీఎం అన్నారు. ఏడాదికి 25 టన్నుల సామర్థ్యంతో ఈ ప్లాంటు ఏర్పాటు చేసినా.. 54 టన్నులకు పెంచుకునే అవకాశముందన్నారు. మొత్తం రూ. 1,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన ప్లాంట్ ద్వారా స్థానికంగా 2 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ ప్లాంటు వల్ల ఏడాదికి 206 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు వాతావరణంలోకి ఏడాదికి 190 టన్నుల నుంచీ 195 టన్నుల వరకూ ఆక్సిజన్ విడుదల అవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పారిశ్రామిక అవసరాల కోసం సీఎన్జీ, ఎల్పీజీలతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని వివరించారు. ఈ సాంకేతిక విధానం కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందన్నారు.

**దేశానికి ఆదర్శంగా..** తిరుపతి జిల్లాలో ప్రవేశపెట్టిన ఈ విధానం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో, అలాగే దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లో కూడా అనుసరించడానికి వీలుగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో తొలి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 ప్రకారం 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, రూ. 10 ట్రిలియన్ల పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం కలుగుతోందన్నారు. హీరో ఫ్యూచర్ ఎనర్జిస్ సంస్థ పర్యావరణ పరిరక్షణకు పనిచేస్తోందని సీఎం చంద్రబాబు కితాబిచ్చారు.

**దేశ, ప్రపంచ మార్కెట్లకు అనువుగా ఏపీ** ఓడరేవులు, బలమైన లాజిస్టిక్ నెట్ వర్కు కలిగి వున్న ఏపీ దేశ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి అనువుగా ఉందన్నారు. అలాగే గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా ఆవిరభవించడానికి కూడా ఏపీ అనువుగా ఉందన్నారు. రాష్ట్రంలో విస్తారంగా ఉన్న వనరులను వినియోగించుకోవాలని పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు ఈ సందరరేగా సీఎం పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పాగాలిలోని రాక్‌మెన్ ఇండస్ట్రీసలో జాయింట్ కలెక్టర్ శుభమ్ బన్సాల్, హీరో ఫ్యూచర్ ఎనర్జిస్ గ్లోబల్ సీఈవో శ్రీనివాస్ అయ్యర్, రాక్‌మన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజాల్, సీఈవో కౌశిక్ మన్నా, ఓహ్మియం ఇంటర్నేషనల్ సీఈవో ఆర్నే బలంటైన్, స్థానిక ప్లాంట్ హెడ్ జగదీశన్, శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాషరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో కూటమికే జేజేలు!



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోని అధికార కూటమి విజయ ఢంకా మోగిస్తోంది. క ృషా?-గుంటూరు, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో 'కూటమి' గెలుపు జెండా ఎగురవేయడం ఖాయమైంది. క ృషా?-గుంటూరు స్థానం నుంచి పోటీ చేసిన టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజా అనూహ్య మెజారిటీతో దూసుకెళుతున్నారు. రౌండు రౌండుకూ ఆయన మెజారిటీ పెరుగుతూ.. మొదటి ప్రాధాన్య ఓట్లతోనే 'రికార్డు గెలుపు' దిశగా సాగుతున్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల స్థానంలో టీడీపీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ కూడా ఆధిక్యంలో కొనసాగుతున్నారు. మూడుసార్లు ఎమ్మెల్సీగా గెలిచిన, బలమైన అభ్యర్థిగా మరోమారు 'క ృషా?-గుంటూరు' బరిలోకి దిగిన కేఎస్ లక్ష్మణరావుకు ఘోర పరాజయం ఎదురవుతోంది. జగన్‌తో అంటకాగడం, వైసీపీ పరోక్ష మద్దతే ఆయన కొంపముంచిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక... ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో 'కూటమి' మద్దతు ప్రకటించిన ఇద్దరు అభ్యర్థుల్లో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. ఏపీటీఎఫ్ నేత రఘువర్మ రెండోస్థానంలో నిలవగా... వైసీపీ పరోక్ష మద్దతు ప్రకటించిన యూటీఎఫ్ అభ్యర్థి విజయగౌరి మూడోస్థానానికి పరిమితమయ్యారు.

# ఉద్యోగాల పేరుతో మోసపోయిన బాధితులకు న్యాయం చేయాలి.



కడప పల్లె వెలుగు మార్చి :3 కేంద్ర ప్రభుత్వం సంస్థ పేరుతో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన కడపకు చెందిన ఆది రవికుమార్ పై చర్యలు తీసుకొని,డబ్బులు కట్టిన ఆరు లక్షల రూపాయలు రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. సోమవారం బాధితులతో కలిసి కడప కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందరరేగా శివకుమార్ మాట్లాడుతూ కడప జిల్లా లో ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో సిసిడిఓ (కెరీర్ కౌన్సిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ )ఉద్యోగం పేరుతో కడప కు చెందిన ఆది రవికుమార్ అనే వ్యక్తి జిల్లా లో భాదితులు వద్ద ఒక్కొక్కరి వద్ద నాలుగు లక్షల నుండి ఆరు లక్షల వరకు డబ్బులు వసూలు చేశాడు అన్నారు. ఇలా మొత్తం జిల్లాలో 21 మంది దగ్గర డబ్బులు వసూలు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ కాలేజీలలో ప్రిన్సిపల్స్ కు,ఆర్జేడీ, డీఈవి వో అధికారులకు సైతం ఫేక్ మెయిల్స్ పంపి ఉద్యోగాలు అపాయింట్మెంట్ లెటర్ లు పంపి అధికారులను మోసం చేశాడు అన్నారు. బాధిత నిరుద్యోగులు మూడు నెలలు ఉద్యోగం చేసిన తర్వాత అధికారులు ఫేక్ ఉద్యోగాలు అని తెలిసి వారిని తొలగించారు అన్నారు.భాదితులు మోసపోయామని తెలిసి ఆది రవికుమార్ ను తాము కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే నెలల తరబడి తిప్పుకుంటూ చివరికి భాదితులు ను బెదిరించడం జరుగుతున్నదని అన్నారు.మోసపోయిన భాదితులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాలేక ఆందోళన చెందుతు న్నార న్నారు. అధికారులు సైతం బాధితులను ఉద్యోగాలు చేర్చుకునే ముందు ఇది నకిలీనా ప్రభుత్వా ర్డర అని కనీసం తెలుసుకోకుండా వాళ్లు కూడా వీళ్ళని చేర్చుకోవడం ద్వారా బాధితులు తీవ్ర గందరగోళానికి అయోమయానికి గురయ్యారన్నారు. కావున మోసపోయిన బాధితులకు ఉద్యోగాల పేరుతో మోసం చేసిన కడపకు చెందిన ఆది రవికుమార్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకొని డబ్బులు ఆరు లక్షల రూపాయలు తిరిగి రికవరీ చేయించి మరొకరికి ఇటువంటి అన్యాయం చేరుకోకుండా ఉండాలంటే అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేవలం కడప జిల్లాలో మాత్రమే కాదని మొత్తం రాష్ట్రంలో 325 మంది ఇదే బాధితులు ఇటువంటి నకిలీ ఏజెంట్ల ద్వారా మోసపోయి ఉద్యోగాలు చేస్తున్నారని వీటన్నింటి పైన ప్రభుత్వ అధికారులు తనిఖీలు నిర్వహించి బాధిత ఏజెంట్ల పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమం లో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి విజయ్ నగర సహాయ కార్యదర్శి శ్రీకాంత్ సభ్యులు వంశీ బాధితులు పాల్గొన్నారు.

## ఈత కు అని వెళ్లిన ఇంటర్ విద్యార్థి దుర్మారణం మరణం



అనంతపురం 3 మార్చ్ పల్లె వెలుగు ఈతకు వెళ్లిన ఇంటర్ విద్యార్థి మ ృత్యు చెందిన సంఘటన కళ్యాణదుర్గం లో ఆదివారం జరిగింది. స్నేహితులతో స్నేహితుల తో కలిసి వెంకటాపురం సమీపంలోని పెన్నా నది ప్రవహిస్తున్న ప్రాంతంలో కార్తీక్ ఈతకు వెళ్లారు.

అక్కడ ఊబిలో ఇరుక్కున్నాడు ఎంతసేపటికి రాకపోవడంతో, స్నేహితులు గాలించారు.ఎంతసేపటికి దొరకపోవడంతో, జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయగా, గాలింపు చేసిన లాభం లేకుండా పోయింది.కార్తీక్ శవమై కనిపించాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ రోజు నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు



అనంతపురం మార్చ్ 3 పల్లె వెలుగుఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్ టు పరీక్ష జరగనుంది. రెండవ సంవత్సరం 22, 960 మంది ఉండగా 63 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8:30 గంటలకు విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు.

## సిసి రోడ్డు పనులను సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి :3 నియోజకవర్గ పరిధిలోని గోపవరం గ్రామం జ్యోతి నగర్ నందు 6 లక్షల %వీ+చీ=జజ% నిధులతో నూతనంగా ప్రారంభించిన సిసి రోడ్డు పనులను సందర్శించి సదరు అధికారులు,కాంట్రాక్టరుతో రోడ్డు పనుల నాణ్యతపై అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య స్థానిక నాయకులు శ్రీను డీలర్ సుబ్బయ్య ఆచారి జిసి పుల్లయ్య కులాయిరెడ్డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహిళా సాధికారత వారోత్సవాలు



నంద్యాల ప్రతినిధి. మార్చి 03. పల్లె వెలుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ మంద.జాలళి ఆలోన్సే ఆద్వర్యంలో మార్చి 3 న సోమవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యలయం మైదానంలో యోగ కార్యక్రమం నిర్యహించారు.అంతేకాక జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో మహిళలకు పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా “యోగ” శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధించిన ప్రగతిని గురించి, మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యలు గురించి అవగాహన కల్పించేందుకు, మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.యోగా, మెడిటేషన్ అనేవి భారతీయ సంస్క ృతిలో ఒక భాగమని, ఇవి మన శరీరం, మనస్సులను సమతుల్యం చేస్తాయని, వీటిని అభ్యసించడం ద్వారా మానసిక వత్తిడిని జయించ గలుగుతామని, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని, మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, యోగా అభ్యాసం ద్వారా మనం పొందే ఉపయోగాలు అనేకమని, ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో యోగాసనాలు గురించి తెలుసుకొని వాటిని ఆచరించాలని పోలీసు అధికారులు సూచించారు.



## పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దుకాణదారుడిదే బాధ్యత

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలుపల్లె వెలుగు.. నగరంలో దుకాణాల వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే సంబంధిత వ్యాపారస్తుడిదే బాధ్యత అని, వారిపై కఠిన చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు హెచ్చరించారు. సోమవారం తెల్లవారుజామునే ఆయన పాతబస్తీ, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణాల వద్ద అపరిశుభ్రంగా ఉండటం వల్ల అనారోగ్యం పాలవుతారని, కావున ప్రతి వ్యాపారస్తుడు తమ దుకాణం వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి దుకాణం వద్ద తప్పనిసరిగా చెత్తకుండీలు ఉండాలని, రహదారులపై చెత్తచెదారం ఉండరాదని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు

## భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులకు మరియు రైతులకు నమస్కారములు,



రాజుపాలెం మండలం పల్లె వెలుగు మార్చి: 3 రేపు అనగా మార్చి 4 వ తేదీ మంగళవారం మన భారతీయ కిసాన్ సంఘ్ ఆవిరావే దినోత్సవం దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి అని మన సంఘ్ జాతీయ నాయకత్వం మరియు రాష్ట్ర నాయకత్వం దిశా నిర్దేశం చేశారు. కావున రాజుపాలెం మండలం, పెద్దమడియం మండల పరిధి లోని గ్రామాలలో జండా ఆవిష్కరణ కార్యక్రమం చేయాలి అని కోరడమైనది అందువలన క్రింద తెల్పిన సమయాలలో ఆయా గ్రామాలలో గ్రామ కమిటీ సభ్యులు రైతుల సమావేశం ఏర్పాటు చెయ్యాలి అని కోరుతూ ఆ సమావేశాలకు జిల్లా కార్యదర్శి శ్రీ రెడ్డి సుబ్బిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ బీరము వేంకటేశ్వర రెడ్డి, చేమికల రామ కృషా? రెడ్డి, జిల్లా సహా కార్యదర్శి నల్లదిమ్మూ తులసి ఈశ్వర రెడ్డి, మండల అధ్యక్షులు హరి మరియు మండల కమిటీ కార్యవర్గ సభ్యులు కూడా హాజరు కానున్నారు.

4 వ తేదీ మంగళ వారం .. 8/30.. గం లకు గోపల్లె 9 గం..లకు. పగిడేల 9/30 గం..లకు కుమ్మరపల్లె 10 గం...లకు పర్లపాడు 10/30 గం.కుఆర్కటవేము 11 గం.లకు.చిన్నసెట్టిపల్లె 11/30 గ ..పొట్టిపాడు 12 గం.లకు కోత్రపాడు 12/30 గ.. వెలవలి 1 గం.కు తొండలదిన్నే 1/30.. గ.. టంగుటూరు. 2గ..లకు వెంగళయ పల్లె. గ్రామాలలో ఆయా సమయాలలో సమావేశాలు ఏర్పాటు చెయ్యాలి అని మనవి ఇట్లు . సుబ్బా రెడ్డి, జిల్లా కార్యదర్శి.

## సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

### ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 17 అర్జీలు



కర్నూలు పల్లె వెలుగు.నగర పరిధిలో వివిధ కాలనీలకు సంబంధించి వచ్చే వినతులను సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని, ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు రాగ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య





తిరుపతి చీప్ బ్యూరో మార్చి 3పల్లె వెలుగు తిరుపతి నగరంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను సోమవారం ఉదయం అధికారులతో కలసి పరిశీలించారు. నగరంలోని 26 వ వార్డులో గల టి.పి. ఏరియా, నెహ్రూ వీధి, గ్రూప్ థియేటర్ రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డు, విషు? నివాసం తదితర ప్రాంతాల్లో ఉదయం ప్రజా మరుగుదొడ్లు, రోడ్లు, పారిశుద్ధ్యం తదితరాలను పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఎక్కువగా సంచరించే రైల్వే స్టేషన్, తదితర ప్రాంతాల్లో ప్రజా మరుగుదొడ్లు శు భ్రంగా ఉంచాలని అన్నారు. రోడ్లపై ఉన్న చిన్న చిన్న గుంతలను కూడా వెంటనే పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. హెూటల్స్ వద్ద తడి, పొడి చెత్త సేకరణను పరిశీలించి, క్రమం తప్పకుండా చెత్త సేకరణ మరింత మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న భవనాల అనుమతులు పరిశీలించాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, డి.ఈ. లలిత, ఏసిపి లు బాలాజి, మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

## ఆరేళ్ల క్రితం మాట్లాడితే ఇప్పుడు అరెస్ట్ చేశారు: రోజా




సినీ నటుడు పోసాని క ృష?మురళిని అరెస్ట్ చేయడం దారుణమని వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా అన్నారు. ఎప్పుడో ఆరేళ్ల క్రితం మాట్లాడితే... మనోభావాలు దెబ్బతిన్నాయని ఇప్పుడు అరెస్ట్ చేశారని మండిపడ్డారు. అన్యాయంగా బీఎన్ఎస్ 111 సెక్షన్ కింద కేసు పెట్టి అక్రమంగా ఇరికించారని విమర్శించారు. ప్రధాని మోదీ వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ గతంలో చంద్రబాబు, బాలక ృష?, లోకేశ్ మాట్లాడలేదా? అని ప్రశ్నించారు. వాళ్లపై ఇదే సెక్షన్ కింద కేసు నమోదు చేయగలరా? అని సవాల్ విసిరారు. వైసీపీ సానుభూతిపరులకు సాయం చేయవద్దని చంద్రబాబు చెప్పడం దారుణమని రోజా అన్నారు. వైసీపీ వాళ్లు కట్టే పన్నులను ప్రభుత్వం తీసుకోవడం లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబుకు ఎదురు మాట్లాడినా, ఆయన తప్పులను ఎత్తిచూపినా సహించలేకపోతున్నారని... వాళ్లపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో వేస్తున్నారని చెప్పారు. అక్రమ కేసులతో రాష్ట్రాన్ని పాలిద్దామనుకుంటే... రేపు మళ్లీ అదే రిపీట్ అవుతుందని అన్నారు. జగన్ సీఎం అయిన తర్వాత కూటమి నేతలకు వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా చంద్రబాబు నెరవేర్చలేదని విమర్శించారు. మొన్నటి బడ్జెట్ తో ఇది మంచి ప్రభుత్వం కాదు, ముంచే ప్రభుత్వం అనే విషయం ప్రజలకు అర్థమయిందని అన్నారు.

## విద్యారణ్య స్కూల్లో యోగా, ధ్యానం పై శిక్షణ



మర్చి 3 అనంతపురం పల్లె వెలుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం అనంతపురం విద్యారణ్య స్కూలులో యోగా, ధ్యానంపై మహిళలకు మహిళా పోలీస్ సిబ్బంది శిక్షణ ఇచ్చారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా సాధికారిత వారోత్సవాల సందరరేగా యోగ, ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు యోగా నిపుణులైన చలపతి, గైనకాలజిస్ట్ సుభాషిని లు యోగ మరియు ధ్యానంపై శిక్షణ ఇచ్చారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి



## అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు. కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, చీఫ్ బ్యూరో మార్చి, 3 :పల్లె వెలుగు** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంత ృప్తి చెందేలా నిరీ?త గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంత ృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని. పెద్దముడియం మండలం బోడితిప్పన పాడు గ్రామానికి చెందిన గోరక రిచర్డ్ తమ మండలంలో ఆదాయ ద ృవీకరణ పత్రంలో ఆది ఆంధ్ర క్రిస్టియన్ ప్రకారం మంజూరు చేయాలని అభ్యర్థించారుచింతకొమ్మదిన్నె మండలంకు చెందిన



పి. రబియా కమలాపురం పాలిటెక్నిక్ కాలేజీ నందు జెట్ సోర్సింగ్ క్రింద జూనియర్ అసిస్టెంట్ పోస్టులో నియామకం చేయాలని కోరారు. ముద్దనూరు మండలం, పెనికెలపాడు గ్రామానికి చెందిన అంగల్లగుత్తి గంగులమ్మ తనకు వితంతు పెన్షన్ ఇప్పించాలని అభ్యర్థించారు.కడప నకాష్ కాపువీధి కి చెందిన డి. వరలక్ష్మి ఇంటి పరిసరాలలో జంగిల్ క్లియరెన్సు చేయించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, ఎస్సీ వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో అంతర్జాతీయా మహిళా దినోత్సవ వేడుకలు

### నందవరం మోడల్ స్కూల్లో విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహణ .. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాసుల. శ్రీనివాసరావు



**మద్రిపాడు మార్చి 03 పల్లె వెలుగు** మద్రిపాడు మండల పరిధిలోని నందవరం వద్ద గల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాసుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు మాట్లాడుతూ లింగ సమానత్వం మరియు సవాలు చేసే పాత్రియాల్ నిబంధనలను ప్రోత్సహించడంలో పురుషుల ప్రమేయం యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు అందించే నిత్యవసర సరుకులు ఎటువంటి పొరపాట్లు జరగకూడదు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 03, :పల్లె వెలుగు** రేషన్ లబ్ధిదారులకు మెరుగైన సర్వీస్ లను అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం భీమవరం మండలం చినమిరం గ్రామంలో 62 నెంబరు రేషను షాపును జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. షాపులో ఉన్న సరుకులు ప్రకారం స్టాకు రిజిస్టరును, కార్డు దారులకు పంపిణీ చేసే రికార్డులను పరిశీలించారు. ఎండియు వాహనముపై సరుకుల వివరాలు రేట్లు పట్టికను పరిశీలించారు. ఈ సంధర్బంగా పలువురు కార్డుదారులు ఇంటి వద్దకు వెళ్లి మాట్లాడారు. పంపిణీ తీరుపై ఆరా తీసి, ఏఏ సరుకులు ఎంత మేర ఇస్తున్నారు కార్డులో ఎంతమంది సభ్యుల ఉన్నారు ప్రతి నెల క్రమం తప్పకుండా రేషన్ సరుకులు తీసుకుంటున్నారా అడిగి తెలుసుకున్నారు. ఇచ్చే ధరలు, పంపిణీపై కార్డు దారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంపిణీ విధానంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న సంబంధిత అధికారులకు ద ృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ షాపులో ఉన్న స్టాకు పంపిణీ చేసిన సరుకుల వివరములు రికార్డును ప్రకారం ఖచ్చితంగా ఉండాలన్నారు. నిరుపేద ప్రజలకు అందించే నిత్యవసర సరుకులు ఎటువంటి పొరపాట్లు జరగకూడదన్నారు. క్రమం తప్పకుండా రేషన్ షాపులు, ఎండియు వాహనం సరుకులు పంపిణీపై పర్యవేక్షణ చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంలో సివిల్ సప్లై రెవెన్యూ ఇన్స్పెక్టరు ఏ.సురేష్, వీఆర్వో శ్రీనివాసు,సిబ్బంది, తదితరులు ఉన్నారు..



## వెలుగోడు లో ఎమ్మెల్యే బుడ్డా జన్మదిన వేడుకలు..



**పల్లె వెలుగు వెలుగోడు :** పట్టణంలోని టిడిపి పార్టీ ఆఫీసు నందు మండల అధ్యక్షులు అన్నారపు శేషి రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు మరియు ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు అలాగే ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో అధికారులతో కలిసి తెదేపా నాయకులు మొక్కలు నాటడం జరిగింది మరియు ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు పేషెంట్లకు పండ్లు బెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్ , మాజీ సర్పంచ్ కలాం , మండ్ల శంకర్ రెడ్డి, దా జాకీర్ హుస్సేన్, సంజీవయ్య, బలుసా రాము, సయ్యద్, భూపాల్ చౌదరి, సూర్య నారాయణ రెడ్డి, మద్దెల శంకర్ రెడ్డి, శివన్న శ్రీనివాసులు కూటమి నాయకులు, ఐ టిడీపీ నాయకులు షేక్ హుస్సేన్ , ఐ టీడీపీ సభ్యులు , ముజీబ్ , రసూల్, మనోహర్, శ్రీను , పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# విద్యా,వైద్య మరియు ఆరోగ్య శాఖ క్షేత్ర స్థాయి అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమము




**కర్నూలు పల్లె వెలుగు** సోమవారంకర్నూలు మెడికల్ కాలేజ్ క్లినికల్ లెక్చరర్ గ్యాలరీలో ఆర్బిఎస్కే,ఆర్కేఎస్కే సమన్వయకర్త డాక్టర్,శైలేశ్ కుమార్ అధ్వర్యంలో చిన్నారులపై లైంగిక దాడుల నివారణపై ఐసిడిఎస్,విద్యా,వైద్య మరియు ఆరోగ్య శాఖ క్షేత్ర స్థాయి అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమము నిర్వహించినారు, జిల్లావైద్య మరియుఆరోగ్యశాఖాధికారి పి.శాంతికళ ఈ కార్యక్రమములోముఖ్య అతిథిగా పాల్గొన్నారు, అనంతరం మాట్లాడుతూ బాలికపై జరిగే అఘాయిత్యలను అరికట్టలంటే పాఠశాల స్థాయి నుంచే మంచి స్పర్శ,చెడు స్పర్శపై బాలికలకు తల్లితండ్రులు అవగాహన కల్పించాలని,ఎదుటి వారు బాలికలతో మాట్లాడుతూ శరీరంలో ఏ ఏ భాగాలను తాకుతూ మాట్లాడుతున్నారో క్షుణ?ంగా గమనించినప్పుడు వారు మంచి వారో ,చెడువారో తప్పక తెలుసుకోవచ్చునని అన్నారు,ఈ విషయాన్ని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ద ృష్టికి తీసుకొని వెళ్లాలని తెలిపారు. 18 సమత్సరములలోపు బాలికలను లైంగికంగా వేధించినా, చిన్నారులపై అత్యాచారంతోపాటు మైనర్లపై దాడులకు పాల్పడేవారిపై మరియు 16 సంవత్సరములలోపు చిన్నారులపై (బాలికాబాలురపైనా)లైంగిక దాడికి పాల్పడినా,అపహరించినా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని,బాల్య వివాహాలు,అఘాయిత్యలపై బాధితులు,గుర్తించిన వారు ఫిర్యాదు చేసేందుకు ప్రభుత్వం చైల్డ్ లైన్ -1098 , 100,181 ఫిర్యాదు చేయాలని, సమాచారం ఇస్తే అధికారులు సత్వరం స్పందించి పిల్లలకు రక్షణ కల్పిస్తారని తెలిపారు. మానసిక వైద్య నిపుణులు (జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమము)డాక్టర్,చైతన్య మాట్లాడుతూ పిల్లలు లైంగిక దాడులకు గురి అయినప్పుడు వారి ఎదుగుదలపై మానసిక,శరీరకంగా చెడు ప్రభావము చూపుతుందని తెలిపారు. వారిలో ఆందోళన,భయం ,మానసిక స్థితిలో మార్పులు, చెడు కలలు, ఏకాగ్రత పెట్టలేపోవడము,లాంటి సమస్యలు ఉంటాయని వారిని గుర్తించి ఏలా కౌన్సెలింగ్ చేయాలో వివరించినారు. ఈ సందర్భంగా డాక్టర్,శైలేశ్ కుమార్ మాట్లాడుతూపుట్టిన శిశువు నుంచి 18 సంవత్సరములలోపు బాల బాలికలకు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా పుట్టుకతో వచ్చే లోపాలను గుర్తించడము,విటమిన్ ల వలన లోపం వచ్చే వ్యాధుల గుర్తింపు,పిల్లల్లో పెరిగే దశలో వచ్చే వ్యాధులను గుర్తించడం,పిల్లల్లో అవయవాల పెరుగుదల లోపించడ వంటి వ్యాధులను గుర్తించి వైద్య ము అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమములో %జాభీ% డాక్టర్.ఉమా ,డైస్ మేనేజర్ ఇరానీ ,ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్ ,ఆర్కేఎస్కే కన్సల్టెంట్ మల్లికార్జున ,డైస్ సిబ్బంది మరియు ప్రాజెక్టనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతాం


### -జాయింట్ కలెక్టర్ అదితి సింగ్-



**కడప- చీఫ్ బ్యూరో మార్చి, 3: పల్లె వెలుగు** – నంది పత్రిక బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ , ఆరోగ్యం మరియు అభివ ృద్ది కి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశం దూరం చేస్తుందని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ "బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్" గా తీర్చిదిద్దుతాం అని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ , ఆరోగ్యం మరియు అభివ ృద్ది కి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశం దూరం చేస్తుందని అన్నారు. అందుకు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తాను, నా కుటుంబం, నా పరిసరాలు, నా గ్రామం మరియు సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూస్తాను, బాల్య వివాహం జరగడానికిచేసిన ఏ ప్రయత్నమైనా పంచాయితీ మరియు ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తాను, బాలల విద్య మరియు భద్రత కోసం నా గళాన్ని వినిపిస్తాను మరియు బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి (శ్రీలక్ష్మి, జడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంక్ లతో కర్నూల్ మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థుల ప్రతిభ

**కర్నూలు పల్లె వెలుగు** .....కర్నూల్ మెడికల్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతున్న వైద్యులు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన పి.జి చివరి సంవత్సరం ఫలితాలలో కర్నూల్ మెడికల్ కాలేజ్ పి.జి విద్యార్థులు వివిధ డిపార్ట్మెంట్స్ నుండి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరచడం పట్ల అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ ఆయా విభాగాల్లో స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులను, విభాగాధిపతులను, అధ్యాపక బ ృందానికి అభినందనలు తెలిపారు. కర్నూల్ మెడికల్ కాలేజీకి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని ఇలా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం ద్వారా కాలేజీ పేరును కొనసాగించినందుకు అభినందనలు తెలిపారు అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని యూ.జీ., పి. జీ విద్యార్థులు రాబోయే పరీక్షల్లో ఇదే విధంగా మంచి ఫలితాలు సాధించాలని కోరారు. జనరల్ సర్జరీ విభాగం లో డా. విషు? శేఖర్ రెడ్డి ( స్టేట్ ఫస్ట్ ర్యాంకు),డా. తేజేశ్వర్ రెడ్డి ( స్టేట్ సెకండ్ ర్యాంక్) డా. శివ నాగ జ్యోతి(స్టేట్ థర్డ్ ర్యాంక్) లు సాధించగా ఫొరెన్సిక్ మెడిసిన్ %డ% టాక్సికాలజీ విభాగం లో %ణీ%. అభినయ్( స్టేట్ ఫస్ట్ ర్యాంక్), మైక్రోబయాలజీ విభాగములో డా. వైష?వి (స్టేట్ సెకండ్ ర్యాంక్), పెథాలజీ విభాగంలో డా.హిమ బిందు (స్టేట్ ఫస్ట్ ర్యాంక్ - థియరీ), అనాటమీ విభాగం లో %ణీ%.జోసిలిన్ పాసుగూరి (స్టేట్ 3%తీ% ర్యాంక్), ఫార్మకాలజీ విభాగం లో డా. శివ రంజని (థియరీ - స్టేట్ ఫస్ట్ ర్యాంక్, ), కమ్యూనిటీ మెడిసిన్ విభాగం లో డా. ఆయేషా,(స్టేట్ 4%త్త% ర్యాంక్) డా.హారిక (స్టేట్ 5%త్త% ర్యాంక్) లు సాధించారు.




# సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె

**. మునేష్పజి**

**కర్నూలు పల్లె వెలుగు ...........** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నేడు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు. ధర్నా ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునేష్ప హాజరై ప్రసంగిస్తూ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల ఉద్యోగ సామాజిక భద్రత కార్మికులకు జీతాలు చెల్లింపు మున్సిపల్ శాఖకు బాధ్యత అప్ప చెప్పాలని పర్మినెంట్ కార్మికులకు పెండింగ్లో ఉన్న డి ఏ అరియర్స్ సు లీవ్ ఎన్ క్యాష్ మెంట్ డబ్బులు చెల్లించాలని. కనీస వేతనం 36 వేలు రూపాయలు చెల్లించాలని. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని చనిపోయిన మున్సిపల్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రధాన డిమాండ్ల రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల ఆందోళనలో నిర్వహిస్తున్నా రు.రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలోని తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత మున్సిపల్ శాఖ మంత్రి మున్సిపల్ రాష్ట్ర ప్రభుత్వాధికారులు కార్మిక నాయకులను పిలిపించి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించకపోతే ఆరో. తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామని. అవసరమైతే గ త్వరితరం లే ని. పరిస్థితుల్లోని మున్సిపల్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులతో సమ్మె చేస్తామని దాని వలన రాష్ట్ర ప్రజలకు కలిగే ఇబ్బందులకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించే వహించవలసి వస్తుందని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సాములు అయ్యరాజు ఏసన్న సవారి సంజీవులు శేఖర్ భాస్కర్ లక్ష్మన్న తిమ్మప్ప అంజి రాధ ఏఐటీయూషి నాయకులు ఆర్ క ృష్ణా?విఢి మల్లన్న రాము నాగరాజు పురుషోత్తం మహిళా నాయకురాలు రబిజాబి వెంకటేష్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు




## ప్రకృతి వైద్యం కోసం కేరళ వెళ్లిన అల్లు అరవింద్

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ప్రక ృతి వైద్యం కోసం కేరళ వెళ్లారు. ఈ విషయాన్ని అల్లు ఫ్యామిలీ సన్నిహితుడు నిర్మాత బన్నీ వాసు వెల్లడించారు. కేరళలోని ఓ ప్రఖ్యాత వెల్ నెస్ సెంటర్ ను అల్లు అరవింద్ సందర్శిస్తారని బన్నీ వాసు తెలిపారు. ఈ వెల్ నెస్ సెంటర్ లో బరువు తగ్గేందుకు ప్రక ృతి చికిత్సలు ఉంటాయని వివరించారు. అల్లు అరవింద్ ఈ సెంటర్ లో కొన్నాళ్ల పాటు చికిత్స పొందుతారని పేర్కొన్నారు. కాగా, అల్లు అరవింద్ కు చెందిన గీతా ఆర్ట్స్ సంస్థ బాలీవుడ్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ ఛావాను తెలుగులో రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ హిస్టారికల్ మూవీ తెలుగులో మార్చి 7న థియేటర్లలోకి రానుంది. ఇందులో విక్కీ కౌశల్ శంభాజీ మహరాజ్ గా అదుత నటనను ప్రదర్శించారు. బాక్సాఫీసు వద్ద ఈ సినిమాకు కాసుల వర్షం కురుస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయికగా నటించింది.



# పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి

**-పిజిఆర్ఎస్ కు 196 దరఖాస్తులు**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మార్చి 03 . పల్లె వెలుగు :ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించి రీ ఓపెన్ అయిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సరైన రీతిలో ఎండార్స్ చేయకపోవడం వల్లే పదేపదే దరఖాస్తులు వస్తున్నాయని... సానుకూల దృక్పథంతో ఆలోచించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నంద్యాల, ఆత్మకూరు, డోన్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ల లాగిన్ లలో 8, డోన్ ఆర్డిఓ లాగిన్ లో 4, డిఐజి లాగిన్ లో 3, డీఎస్ఓ లాగిన్ లో 3, డిపిఓ లాగిన్ లో 2 దరఖాస్తులు రీ ఓపెన్ అయ్యాయని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఎ లో వున్న 37 దరఖాస్తులు, పెండింగ్ లో ఉన్న 4 రీ ఓపెన్ ధరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని భూ సమస్యలకు రెవిన్యూ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



# వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ

**-బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మార్చి 03 . పల్లె వెలుగు :ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడు చక్రాల సైకిళ్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వికలాంగ లబ్ధిదారులకు వీల్ చైర్ లను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా వికలాంగులకు వీల్ చైర్లు, దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లను కలెక్టర్ పంపిణీ చేసారు. జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వీల్ చైర్ కావాలని దరఖాస్తు చేసుకున్న ఐదు మంది వికలాంగుల లబ్ధిదారులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో వీల్ చైర్ 8000 రూపాయల విలువగల 5 వీల్ చైర్లను ఐదు మంది వికలాంగ లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. అలాగే ఆరు మంది దివ్యాంగ విద్యార్థులకు 30 వేల రూపాయల విలువ చేసే ల్యాప్ ట్యాప్ లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇకనుండి వీల్ చైర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వీల్ చైర్ లను ఇంటి వద్దనే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వికలాంగుల సంక్షేమ అధికారులను ఆదేశించారు.ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన కోసం సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతోందని... ఈ మేరకు అన్ని మండలాలలో కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కృషి చేస్తానని జిల్లా, డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. పిజిఆర్ఎస్ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు సంతకాలు చేసారు.



# వేసవిలో త్రాగునీటి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయండి

**-సర్వేలను వేగవంతంగా, నాణ్యతగా పూర్తి చేయించండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మార్చి 03 . పల్లె వెలుగు వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి ఎద్దడినిని ఎదుర్కొనేందుకు పక్కా ప్రణాళిక రూపొందించి ఆ మేరకు బోర్ వెల్స్ డీపనింగ్, ఫ్లషింగ్, పైప్ లైన్ల మరమ్మత్తులను చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది చేపట్టిన పి4 సర్వే 15 శాతం పెండింగ్లో ఉందని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పెండింగ్లో ఉన్న 38 శాతం ఎంఎస్ఎంఈ సర్వేతో పాటు వర్క్ ఫ్రం హోం, మిస్సింగ్ ఎంప్లాయిస్, మిస్సింగ్ సిటిజన్ హౌస్ హోల్డ్ డేటా, చైల్డ్ ఆధార్ అప్డేట్ తదితర సర్వేలన్నీ నిరీ?త కాల వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. సిరివెళ్ల మండలంలో అన్ని పారామీటర్ల సర్వేలో వెనుకబడి ఉందని పనితీరు మెరుగుపరుచుకుని వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గ ృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఖచ్చితంగా ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల సమయంలో పిల్లల ఆరోగ్యం సరిగా చూసుకోవడంతో పాటు పౌష్టికాహారాన్ని అందించి ఉత్తీర?త శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ సి విషు? చరణ్ మాట్లాడుతూ రెవిన్యూ పరంగా భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న రీ సర్వే, మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారానికి తాసిల్దార్లు, ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.




# పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించండి

**లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, పల్లె వెలుగు ..పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అదే విధంగా రీఓపెన్ అయిన అర్జీలపై కూడా ప్రత్యేక ద ృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు..అలాగే గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పిజిఆర్ఎస్ కి సంబంధించి వచ్చిన అర్జీలు సక్రమంగా పరిష్కారం అయ్యాయా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. కలెక్టరేట్ లో ఉన్న ఆయా కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి కలెక్టరేట్ లో ఉన్న ఆయా కార్యాలయాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంచడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఆయా కార్యాలయాల కిటికీల్లో నుండి ఖాళీ వాటర్ బాటిల్స్, టీ కప్పులు బయటికి పడేసి పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నారని తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేశారు..ప్రతి నెలా 3 వ శనివారం స్వచ్ఛాంధ్ర – స్వఛతా దివస్ కార్యక్రమాలను నిర్వహించుకుని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్తుంటే కలెక్టరేట్ ను శుభ్రంగా ఉంచుకోకపోతే ఎలా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత హెచ్ఓడి ల మీద ఉందన్నారు..అపరిశుభ్రంగా ఉంచిన కార్యాలయాల హెచ్వోడీ లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని, ఇలాగే కొనసాగితే జరిమానా విధిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. ఆయా కార్యాలయాల వద్ద చెత్త వేయడానికి పెద్ద పెద్ద బకెట్ లు ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

**బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, పల్లె వెలుగు ....జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ క ృషిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు.కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందరరేగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరం అని తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలికల విద్యా, రక్షణ, ఆరోగ్యం, అభివ ృద్ధికి ఆటంకం కలుగుతుందని, వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని తెలిపారు. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని కలెక్టర్ కోరారు..గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అంతకు ముందు "ఆడపిల్లను రక్షిద్దాం – ఆడపిల్లను చదివిద్దాం" అనే నినాదంతో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ ఫ్లెక్సీ పై జిల్లా కలెక్టర్ సంతకం చేసి, కలెక్టరేట్ ఆవరణ లో మొక్కలు నాటారు.. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్వో వెంకట నారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా అధికారులు కూడా సంతకాలు చేశారు..



# గాలికుంటు టీకాలు వేయించుకోండి మీ పశువులని కాపాడుకోండి



పల్లె వెలుగు గడివేముల గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో ఈ నెల ఒకటి నుండి 30వ తేదీ వరకు ఉచితంగా అన్ని గ్రామాలలో గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహించారు ఈ టీకాలు నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు తప్పనిసరిగా వేయించాలి డాక్టర్ బాబా ఫక్రుద్దీన్ తెలిపారు గాలి కుంటూ వస్తే లక్షణాలు. జ్వరం అధికంగా ఉంటుంది .పాల ఉత్పత్తి తగ్గి పోవడం. చోంగ మరియు నోటి నుండి సేవలు ఎక్కువగా కారుత ఉంటాయి. నోటిలో నాలుకపై బొప్పట్లో ఏర్పడతాయి దంతాల చిగురులపై దుప్పట్లు ఏర్పడతాయి మరియు ఆ బొప్పట్లు పగిలి పుల్లుగా మారుతాయి. దీనివల్ల పశువులు గడ్డి దాన తీసుకోవడం మానివేస్తాయి మరియు పశువులు నిరసించి పోతాయి. కాళీ గజ్జల మధ్య కూడా పుండ్లు ఏర్పడతాయి దీనివల్ల నడవలేక పోవడం జరుగుతుంది పశువు రైతులు జాగ్రత్తలు పాటించాలి. ఒకవేళ ఇలాంటి లక్షణాలు ఉన్న పశు వుని గమనించినట్టు అయితే వాటిని వేరే పశువుల నుంచి దూరంగా పెట్టాలి దానివల్ల వ్యాధి వ్యాప్తి చెందదు. దూడలకు పాలు తాపించకూడదు చికిత్స పాటించాలి. ఒక పూట మాత్రమే గంజి లేదా తౌడు అందించాలి మరియు మొదటి గడ్డిని అందించాలి మరియు శక్తికి గ్లూకోజ్ వంటి పౌడర్ను స్థాపించాలి. పిండికి బోరిక్ యాసిడ్ పౌడర్ మరియు టీచర్ మిశ్రమాన్ని పూయాలి మరియు గాయాలు త్వరగా మానటానికి నోటి లోపల టు పిక్స్ స్ప్రే వాడవచ్చు. ప్రతిరోజు ఐదు రోజుల వరకు ఇదేమి యాంటీబయాటిక్ మరియు నొప్పుల సూదులు వేయించాలి ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క పాడి రైతు గాలి కుంటూ సోదిని పశువులకు వేయించాలని డాక్టర్ బాబా ఫక్రుద్దీన్ తెలిపారు

# పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న 6 మంది విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్ లు అందచేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, పల్లె వెలుగు ....పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న 6 మంది విభిన్న ప్రతిభావంతులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ల్యాప్ టాప్ లను అందచేశారు..సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 6 ల్యాప్ టాప్ లను కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులకు అందజేశారు.. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేసిన అర్హులైన విభిన్న ప్రతిభావంతుల కొరకు ల్యాప్ టాప్ లను మంజూరు చేస్తోందన్నారు.. ఒక్కొక్క ల్యాప్ టాప్ దాదాపుగా 58 వేల రూపాయలు ఉంటుందన్నారు...ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఉన్నత స్థానం చేరుకునేందుకు క ృషి చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు... ఈ సందరరేగా స్థానిక ప్రకాష్ నగర్ లో నివాసం ఉన్న హకీమ్, రేష్మా ల కుమారుడు ఉమర్ కి ట్రై సైకిల్ ఇప్పించాలని కలెక్టర్ గారికి అర్జీ సమర్పించగా.. కలెక్టర్ వెంటనే స్పందించి విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులతో మాట్లాడి తక్షణమే వీల్ చైర్ ఇప్పించారు.... విభిన్న ప్రతిభావంతుల సౌకర్యార్థం అన్ని జిల్లా కార్యాలయాలో ర్యాంప్ లు ఏర్పాటు చేయాలని, డిపీఓ, డిఈఓ కార్యాలయాలలో మాత్రం ఇంకా ఏర్పాటు చేయలేదని, త్వరితగతిన ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయీస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు...

# లపశువులకు గాలికుంటు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ, నియంత్రణకు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకునేలా పశు పోషకులకు అవగాహన కల్పించండి.

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.**



కర్నూలు పల్లె వెలుగు ...పశు వులకు గాలికుంటు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ, నియంత్రణకు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకునేలా పశు పోషకులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పశుసంవర్ధక శాఖ అధికారు లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో "జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకము" వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల ఒకటో తారీకు నుండి 30 వ తారీకు వరకు "జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకము" లో భాగంగా గాలికుంటు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించబడుతోందన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల వల్లన కలిగే లాభాలను గురించి, నివారణ మరియు నియంత్రణ గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరంగా తెలియజేసి పశువులు వ్యాధి బారిన పడకుండా చూడాలని పశుసంవర్ధక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. జి.శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోండి



అనంతపురం మార్చ్3 (పల్లె వెలుగు) అనంతపురం విద్యాశాఖ అధికారిపై రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర యువజన అధ్యక్షుడు జీవి ఉజ్వల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.గ్రీవెన్స్ తో కలిసి ఎస్టీ, ఎస్సీ,బీసి, పాఠశాలలో పనిచేయవలసిన ఉపాధ్యాయులను ఎలాంటి ఆదేశాలు లేకుండా తన వద్ద ఉంచుకున్నారని తెలియజేశారు. పాఠశాలలో సిబ్బంది కొరతతో ఇబ్బంది పడుతున్నారు. ఆయన పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రకృతి వైద్యం కోసం కేరళ వెళ్లిన అల్లు అరవింద్

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ప్రక ృతి వైద్యం కోసం కేరళ వెళ్లారు. ఈ విషయాన్ని అల్లు ఫ్యామిలీ సన్నిహితుడు నిర్మాత బన్నీ వాసు వెల్లడించారు. కేరళలోని ఓ ప్రఖ్యాత వెల్ నెస్ సెంటర్ ను అల్లు అరవింద్ సందర్శిస్తారని బన్నీ వాసు తెలిపారు. ఈ వెల్ నెస్ సెంటర్ లో బరువు తగ్గేందుకు ప్రక ృతి చికిత్సలు ఉంటాయని వివరించారు. అల్లు అరవింద్ ఈ సెంటర్ లో కొన్నాళ్ల పాటు చికిత్స పొందుతారని పేర్కొన్నారు. కాగా, అల్లు అరవింద్ కు చెందిన గీతా ఆర్ట్స్ సంస్థ బాలీవుడ్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ ఛావాను తెలుగులో రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ హిస్టారికల్ మూవీ తెలుగులో మార్చి 7న థియేటర్లలోకి రానుంది. ఇందులో విక్కీ కౌశల్ శంభాజీ మహరాజ్ గా అదుతే నటనను ప్రదర్శించాడు. బాక్సాఫీసు వద్ద ఈ సినిమాకు కాసుల వర్షం కురుస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయికగా నటించింది.

# కెవి సుబ్బారెడ్డి అశోక ఇంజనీరింగ్ కాలేజీల మురికినీటి నుండి దూపాడు గ్రామ ప్రజలను కాపాడాలని కాపాడండి

**కల్లూరు పల్లె వెలుగు ....** కల్లూరు మండల తాసిల్దార్ కార్యాలయాన్ని దూపాడు గ్రామ ప్రజలు మరియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 5 గంటల పాటు తాసిల్దార్ కార్యాలయాన్ని దిగరేధం చేయడం జరిగింది. అనంతరం తాసిల్దార్ రావడంతో వారికి వినతిపత్రం ఇచ్చి సమస్యను తెలియజేచేశారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామక ృష? మండల కార్యదర్శి క ృష? మండల నాయకులు మధు మాట్లాడుతూ కల్లూరు మండలం దుపాడు గ్రామంలో సుమారు 300 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. దూపాడు గ్రామాన్ని కార్పోరేషన్లో విలీనం చేశారు కానీ కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి సమయంలో కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ, అశోక మహిళా ఇంజనీరింగ్ కాలేజీల బాత్రూంలో నీళ్లు, టాయిలెట్స్ నీళ్లు హంద్రీ నదిలోకి వదిలి ( రింగు బావి దగ్గర ) కలుషితం చేసి గ్రామ ప్రజలను పూర్తిగా అనారోగ్యాల పాలు చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు నిత్యం వాంతులు, విరోచనాలు, విష జ్వరాల బారిన పడి అనారోగ్యం పాలవుతున్నారు భయభ్రాంతులకు గురవుతూ ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమస్యపై అనేకమార్లు అధికారులకు విజ్ఞాపన చేసినప్పటికీ స్పందించడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు .గుడ్లప్పగించి చూస్తున్నారు తప్ప మురుగునీరు రాకుండా కట్టడి చేయడం లేదు. దీని వెనకాల ఉండే రహస్యం ఏమిటో గ్రామ ప్రజలకు అర్థం కావడం లేదు వారు ప్రశ్నించారు. కనీసం మంచినీటిని కూడా నోచుకోలేక కార్పొరేట్ కాలేజీలు వదిలిన మురికి నీటిని తాగవలసిన దుస్థితి గ్రామ ప్రజలకు పట్టింది. ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే! వారు నిలదీశారు ప్రజలను పక్కదారి పట్టించడం, మోసం చేయడం అంతేకాదు కొంతమందిని ప్రలోభ పరుచుకొని తమ కాలేజీలో మురుకునీళ్లు నదిలోకి పంపుతున్నారు అని అన్నారు. పైగా ఫిల్టర్ నీళ్లు అందిస్థా మని చెబుతున్నారు. హంద్రీనదిలో మాకు ఉన్న సురక్షితనీరు వదులుకోవడానికి సిద్ధంగా లేమని గ్రామ ప్రజలందరూ%జ% ముక్తకంఠంతో చెప్పాలని వారు కోరారు . మాకు ఉన్న మంచినీటి సౌకర్యాలు వదులుకొని వాటిని భ్రష్టి పట్టించి ఎవరో అందించే ఎప్పుడు అందిస్తారు ఏమో, ఎప్పుడు నిలిపివేస్తారో తెలియని ఆ నీళ్ల కోసం



ఎదురుచూడాల్సినటువంటి దుర్గతి మాకు ఏమిటి? మాకు హంద్రీనదినీళ్లు సురక్షితంగా ఉంటే చాలు అని గ్రామస్తులు అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ వారి యొక్క సంఘీభావాన్ని ప్రకటించారు. సమస్య పరిష్కారము కానీ ఎడల సిపిఎం పార్టీ మరియు గ్రామ ప్రజల పెద్ద ఎత్తున ఉద్యమానికి పూనుకుంటారని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా అధ్యక్షులు అబ్దుల్లా జిల్లా ఉపాధ్యక్షుడు సాయి ఉదయ్, హరిబాబు దూపాడు గ్రామ ప్రజలు షేక్షావలి, ఈశ్వర్, వినోద్, గాలేన్న, నారాయణ తదితరులు 60 మంది పైగా పాల్గొన్నారు.

## 3 రోజు కొనసాగుతున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు



**కర్నూలు పల్లె వెలుగు** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాలతో కళాశాలలు, పాఠశాల లో మహిళా విద్యార్థినిలకు వ్యాస రచన పోటీలు.ఈ రోజు అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలో మహిళ విద్యార్థులకు పోలీసులు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మార్చి 8 వరకు జిల్లా వ్యాప్తంగా "మహిళా దినోత్సవ వారోత్సవాలు" నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మహిళల చట్టాల గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.మహిళా చట్టాలు , ఫోక్సో యాక్ట్ , సామాజిక మధ్యమాలు మరియు సైబర్ క్రైమ్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలోని( కర్నూలు సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల, అశోక ఉమెన్స్, కెవిఆర్ ) కళాశాలలు, పాఠశాలల్లో మహిళ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీసు అధికారులు తెలియజేశారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్ లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 7777877722 కు నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో మాస్టర్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



**నంద్యాల ప్రతినిధి. మార్చి 03 . పల్లె వెలుగు ):**విశాఖపట్నంలో జరిగిన బెంచ్ ప్రెస్ ఏడవ రాష్ట్ర స్థాయి పోటీలలో మాస్టర్ స్కూల్ విద్యార్థి జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించి గోల్డ్ మెడల్ పొందడం జరిగిందని, రాష్ట్రస్థాయి నాలుగవ డెడ్లిఫ్ట్ పోటీలలో మూడవ బహుమతి పొందడం జరిగిందని బ్రాంజ్ మెడల్ అందుకున్నారని మాస్టర్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో హలీమా మాట్లాడుతూ రాష్ట్ర రాష్ట్రస్థాయిలో పలు జిల్లాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఈ పోటీలకు హాజరు కావడం జరిగిందని మొట్టమొదటిసారిగా పాల్గొన్న మా విద్యార్థి ఒకేసారి రెండు బహుమతులు గెలుచుకోవడం చాలా ఆనందకరమని తెలియజేశారు.ఈ సందర్భంగా కోచ్ పుల్లయ్య గారికి అభినందనలు తెలిపారు




## సైనికులకు నంద్యాల ఐఎంఏ ఉచిత వైద్య సేవలు

**-ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**-పుట్టుకతో వినికిడి లోపం ఉన్నవారికి కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్స గొప్పవరం: ఎన్ఎండి ఫయాజ్**






**నంద్యాల ప్రతినిధి. మార్చి 03 . పల్లె వెలుగు ):**నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో సోమవారం మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో "వీర సైనికునికి వందనం" పేరిట సైనికులకు, సైనికుల కుటుంబాలకు నంద్యాల ఐఎంఏ వైద్యుల ఆసుపత్రులన్నిటిలో నిరంతర ఉచిత వైద్య సేవా కార్యక్రమాన్ని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లాంచనంగా ప్రారంభించారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం మరియు సైనికులకు సేవా కార్యక్రమాల ప్రారంభోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, గౌరవ అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్. ఎం. డి.ఫయాజ్, ఐ ఎం ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా మధుమణి ఆసుపత్రి చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్ పుట్టుకతో వచ్చే వినికిడి సమస్య కు తమ ఆసుపత్రిలో చేసే కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సల గురించి వివరించారు.ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా నంద్యాల వైద్యులు ఆర్మీ,నేవీ, ఎయిర్ ఫోర్స్ లలో పనిచేస్తున్న సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత ఓ పి డి సేవలు అందించడానికి ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ద ృష్టికి తీసుకువెళ్లి నంద్యాల సూర్తిగా దేశవ్యాప్తంగా వైద్యులు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించడానికి క ృషి చేస్తామన్నారు. ప్రపంచ వినికిడి దినోత్సవం ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పుట్టుకతో వినికిడి లోపం ఉన్నవారికి 8 లక్షల రూపాయల విలువచేసే కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు మధుమణి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ నంద్యాలలో 150 మందికి చేయడం అభినందనీయమన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్.ఎం.డి. ఫయాజ్ మాట్లాడుతూ వినికిడి లోపం ఉన్నవారి సంఖ్య ప్రతియేటా పెరుగుతున్నదని, దాదాపు ప్రతి సంవత్సరం లక్ష మంది వినికిడి లోపంతో దేశంలో పుడుతున్నారని,మన రాష్ట్రంలో లక్షల రూపాయలు వెచ్చించి వీరికి అవసరమైన కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఎన్టీఆర్ వైద్య సేవ కింద అందజేస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలిపారు. నంద్యాలలో ఈ శస్త్ర చికిత్సలు రాయలసీమలోనే మొట్టమొదటిసారిగా మధుమణి ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురావడం హర్షనీయమన్నారు డాక్టర్ రవిక ృష?, డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ సైన్యంలో, నావిక,వాయు దళాలలో ప్రస్తుతం పనిచేస్తున్న సైనికులకు,వారి కుటుంబ సభ్యులకు నంద్యాలలో ఉన్న ఐఎంఏ వైద్యుల ఆసుపత్రులన్నిటిలో నిరంతర ఓపిడి ఉచిత సేవలు వీర సైనికునికి వందనం, సెల్యూట్ టు సోల్జర్ అన్న పేరు మీద ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు. సైనికులు దేశ రక్షణలో చేస్తున్న త్యాగాలకు క ృతజ్ఞతా పూర్వకంగా నంద్యాల వైద్యులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. దీనికి సంబంధించిన వివరాలు అన్ని ఆసుపత్రులలో ఓ పి డి విభాగంలో ఉంచడం జరుగుతుందన్నారు. సైనికులు వారి కుటుంబ సభ్యులు ఈ చిరు సేవా కార్యక్రమాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు ఆసుపత్రులలో ప్రదర్శించే ఈ సేవా కార్యక్రమానికి సంబంధించిన వివరాలతో కూడిన వాల్ పోస్టర్ లను డాక్టర్ బైరెడ్డి శబరి,ఎన్.ఎమ్.డి.ఫయాజ్,డాక్టర్ రవి క ృష? ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధుమణి చారిటబుల్ సొసైటీ తరపున ఎంపీ బైరెడ్డి శబరి,ఎన్.ఎం.డి ఫయాజ్ చేతుల మీదుగా వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ఈరోజు ఉచితంగా చేసే వినికిడి పరీక్షలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ నాగమణి, డాక్టర్ మాధవి,డాక్టర్ మణిదీప్, డాక్టర్ కార్తీక్ డాక్టర్ పెసల సునీత, ఆడియాలజిస్ట్ మస్తానయ్య, అధిక సంఖ్యలో కాక్లియర్ ఇంప్లాంట్ సస్చర చికిత్సలు చేయించుకున్న బాలలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పోలీసు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కార్యక్రమానికి 72 ఫిర్యాదులు

**-విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం**

**-అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు**




**నంద్యాల క్రైమ్. మార్చి 03 .పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి 72 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ ఆదేశించారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు

**-జీవితంలో బ్రతకాలని ఆశ .....కానీ ఆర్థిక స్థోమత లేదు**

**-నయం కానీ వైద్యం......**





**చాగలమర్రి. మార్చి 03 . పల్లె వెలుగు):** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు మానవత్వం చాటుకొని అనాధ గా మారిన యువకుడిని నిరాశ్రయుల వసతి గ ృహంలో చోటు కల్పించారు. వల్లంకొండు సాయి సుదర్శన్ మాట్లాడుతూ చాగలమర్రి మండలం కొత్తపల్లె గ్రామానికి చెందిన సంగటి సంజీవ రెడ్డి తన తల్లిని కోల్పోవడంతో అనాదగ మారి ఆరోగ్యం క్షీనించడంతో ఆర్థిక స్థోమత లేక ఆళ్ళగడ్డ బస్టాండ్ సమీపంలో కనిపిస్తే వల్లంకొండు సాయి దయార్ధ హ ృదయాలతో తనకు చోటు కలిపించాడు.ఎవరైన దాతలు ఆరోగ్యం పరంగా , ఆర్థికంగా సహాయం చేయాలి అనుకున్నవారు ఈ నంబర్ కు ఫోన్ పే చేయగలరని మనవి 9948340319.ప్రస్తుతానికి తనకు అవసరమయ్యే సామగ్రి కూడా ఎవరైన స్పందించి దాత రూపంగా సహాయం చేయాలని ఆయన కోరారు.

## రాయల్ చాయ్ కేఫ్ అండ్ బేకరీ ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల ప్రతినిధి. మార్చి 03 . ( పల్లె వెలుగు** :నంద్యాల స్థానిక చాముకాల్వ సమీపంలో ఏర్పాటు చేసిన రాయల్ చాయ్ కేఫ్ అండ్ బేకరీ ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నిర్వాహకులు వ్యాపార రంగంలో అభివ ృద్ధి చెందాలని అలాగే ఇలాంటి షాప్స్ మరెన్నో ఏర్పాటు చేయాలని వారితోపాటు మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు . అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు .. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , అతావుల్లా ఖాన్ , గోవింద నాయుడు , దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల అభివ ృద్ధికి 20 వేల అందించిన పూర్వ విద్యార్థి




**రుద్రవరం ప్రతినిధి మార్చి 3 పల్లె వెలుగు** రుద్రవరం మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007 వ సంవత్సరం వరకు చదివిన పూర్వ విద్యార్థి సింగతల మహేష్ రెడ్డి తమ తోటి విద్యార్థులతో కలిసి పాఠశాల అభివ ృద్ధికి 20 వేల రూపాయలు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు తెలిపాడు. పాఠశాలలో బండపరుపు కోరకు ఈ సహాయం చేస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ గతంలో కూడా కొందరు పాఠశాలకు విరాళం అందించారని ఈ మొత్తం డబ్బులతో పాఠశాలలో ప్రార్థన ఆవరణంలో బండ పరుపు వేయించాలని నిర?యించినట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా సహాయం చేయదలుచుకుంటే పాఠశాలకు వచ్చి తమ వంతుగా విరాళాలు అందించాలని ఆయన కోరారు.

# గంజాయితో దొరికిపోయిన ఐఐటీ బాబా

**ఛాంపియన్స్ ట్రోఫీలో తప్పుడు జోస్యంతో విమర్శలపాలు**


**ఇటీవల ఓ న్యూస్ డిబేట్ లో తనను కొట్టారని ఆరోపణలు**

**మరోసారి వార్తల్లోకెక్కిన ఐఐటీ బాబా**




ఐఐటీ బాబా పేరిట ఎంతో ఫేమస్ అయిన అభయ్ సింగ్ తాజాగా గంజాయితో దొరికిపోయాడు. కుంభమేళా సందర్భంగా ఎంతో పాప్యులారిటీ పొందిన ఈ ఐఐటీ బాబా... ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీలో దాయాదుల పోరు సందర్భంగా... పాక్ పై కోహ్లీ పరుగులు చేయలేడని, ఈ మ్యాచ్ లో బారత్ ఓడిపోతుందని చెప్పాడు. కానీ ఆ మ్యాచ్ లో కోహ్లీ సెంచరీ చేయడం, టీమిండియా గెలవడం అందరికీ తెలిసిందే. దాంతో ఐఐటీ బాబాపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత టీవీ చానల్ డిబేట్ లో తనను కొట్టారని ఆరోపణలు చేశాడు. ఆ వ్యవహారం సద్దుమణిగింది అనుకునే లోపు... లేటెస్ట్ గా గంజాయి వ్యవహారంలో చిక్కుకున్నాడు. గంజాయి కేసులో అతడిని జైపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. జైపూర్ లో ఓ హెూటల్ లో ఉన్న ఐఐటీ బాబా నుంచి గంజాయి, ఇంకా పలు మాదక ద్రవ్యాలు కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది. దీనిపై ఐఐటీ బాబా స్పందిస్తూ... తన వద్ద లభించింది గంజాయి కాదని, ప్రసాదం అని చెప్పుకొచ్చాడు. ఈ ప్రసాదం సేవించడం తప్పు అయితే, కుంభమేళాలో అనేకమంది ఈ ప్రసాదాన్ని తీసుకున్నారని, వాళ్లందరినీ కూడా అరెస్ట్ చేయాల్సి ఉంటుందని అన్నాడు. కాగా, జైపూర్ పోలీసులు అతడిపై ఎన్డీపీఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎం ఎస్ ఎం ఈ సర్వే త్వరగా పోటీ చేయండి



## జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 03, పల్లె వెలుగు** ఎం ఎస్ ఎం ఈ సర్వే త్వరగా పూర్తి చేయుటకు చిన్న, మధ్య తరహా పరిశ్రమల వ్యాపారులు అధికారులకు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ ఎం ఎస్ ఎం ఈ సర్వే లో భాగంగా భీమవరం బస్టాండ్ 20 వార్డు మసీదు రోడ్డు గ్యాస్ ట్రేడింగ్ షాపు, కిరాణా జనరల్ స్టోర్స్, టైలరింగ్ షాపులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి సందర్శించి ఎం ఎస్ ఎం ఈ నమోదుపై ఆరా తీశారు. ఎం ఎస్ ఎం ఈ సర్వే త్వరగా పూర్తి చేయుటకు చిన్న, మధ్య తరహా పరిశ్రమల వ్యాపారస్తులు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఏపీ ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది నిర్వహిస్తున్న ఎం ఎస్ ఎం ఈ సర్వేకు జిల్లాలోని అందరూ చిన్న, మధ్య తరహా వ్యాపారస్తులు తమ వద్ద ఉన్న పాన్ కార్డు, ఆధార్ కార్డు, జిఎస్టి, పవర్ బిల్లుతో ఎం ఎస్ ఎం ఈ సర్వే నమోదు చేయుటకు వచ్చిన గ్రామ వార్డు సచివాలయం



సిబ్బందికి పూర్తి సహాయ సహకారాలు అందించి సర్వే త్వరగా పూర్తి అయ్యేటట్లు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కోరారు. సంబంధిత శాఖల అధికారులు సర్వే త్వరగా పూర్తి అయ్యేటట్లు క ృషి చేయాలని సూచించారు. ఈ సందరరేగా జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, ఐ పీ ఓ జె వి సి శ్రీపతిరావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగోన్నతిలో స్టాండింగ్ కమిటీ, కౌన్సిల్ దే తుది నిర్ణయం

## .కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 3 పల్లె వెలుగు** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయములో హెల్త్ అసిస్టెంట్ పదోన్నతి కల్పించడంలో స్టాండింగ్ కమిటీ / కౌన్సిల్ వారు మాత్రమే తుది నిర?యం తీసుకోవలసి వుంటుంధని, ఇందులో కమీషనరుకు తుది నిరా?యాధికారాలు ఉండవు. కౌన్సిల్ లేని పక్షంలో ఉద్యోగొన్నతి లో తుది నిర?యం తీసుకునే అధికారం ప్రత్యేక అధికారికి ఉంటుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకటన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు జీ.ఓ.ఎం.ఎస్.నెం.780 తేదీ: 20.11.2008 అనుసరించి హెల్త్ అసిస్టెంట్ పోస్ట్ నకు కావల్సిన విద్యా అర్హత ఇంటర్మీడియట్ నందు బయాలజీకల్ సైన్స్ లేక మ్యాథ్స్, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ కలిగి ఉన్నచో శానిటరీ జవాన్ నుండి హెల్త్ అసిస్టెంట్ గా పదోన్నతి కల్పించు వీలున్నది. కానీ తిరుపతి నగరపాలక సంస్థ నందు



సదరు శానిటరీ జవాన్ పోస్టు లేనందున నిర్ధారించిన నాలుగవ తరగతి సీనియారిటీ జాబితాను అనుసరించి సదరు పై తెలిపిన అర్హతలు కలిగి ఉన్న వారిని హెల్త్ అసిస్టెంట్ పోస్టునకు పదోన్నతి కల్పించుటకు స్టాండింగ్ కమిటీ వారికీ అధికారము కలిగి ఉన్నది. ప్రస్తుతం స్టాండింగ్ కమిటీ లేనందున, తేదీ 20.02.2025 నందు జరిగిన కౌన్సిల్ సమావేశము నందు హెల్త్ అసిస్టెంట్ పదోన్నతి పై కౌన్సిల్ చర్చనీయాంసము ఉంచగా సదరు కౌన్సిల్ చర్చనీయాంసము పై కౌన్సిల్ సభ్యుల అభ్యర్ధన మేరకు కౌన్సిల్ తీర్మానము వాయిదా వేయడం జరిగినది. ఈ పదోన్నతిపై స్టాండింగ్ కమిటీ లేదా కౌన్సిల్ వారు మాత్రమే తుది నిర?యం తీసుకోవాల్సి ఉన్నది. మరో గమనించదగ్గ విషయం ఏమిటంటే గతంలో ఎప్పుడూ కూడా ఈ పదోన్నతి సబ్జెక్టు ను కౌన్సిల్ లో ఉంచలేదు. స్టాండింగ్ కమిటీ లేకపోవడంతో, ఇందులో తుది నిర?యం తీసుకునే అవకాశం తనకు లేక పోవడంతో అర్హులకు న్యాయం జరగాలనే కమిషనర్ ఎన్.మౌర్య కౌన్సిల్ సబ్జెక్టుల్లో ఉంచారు. ఐతే ఈ అంశాన్ని కౌన్సిల్ వాయిదా వేయడం జరిగింది. కావున తదుపరి సూచనలు కొరకు ప్రభుత్వం వారికి పంపడం జరుగుతుంది. మరియు సదరు చర్చనీయాంశమును స్టాండింగ్ కమిటీ / కౌన్సిల్ వారి ముందు ఉంచడం జరుగుతుంది. ఈ విషయములో తప్పుడు ఆరోపణలు చేయడం భాధ్యతారాహిత్యం.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 52 వినతులు.



## కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 52 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 18 మంది తమ సమస్యలు తెలుపగా, 34 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునిక ృష? పాల్గొనగా కార్పొరేటర్ నరసింహ ఆచారి సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ రిజర్వాయర్ రోడ్డులో అన్నదమ్ములం బాగా పరిష్కారం చేసుకున్నామని, మాకు సర్వే చేస్తే పన్ను బకాయిలు చెల్లిస్తామని, నేను డయాలసిస్ పేషెంట్ అని నేను వెలి ముద్ర వేస్తే శిరీష అనే పేరు వస్తుంది పరిష్కరించాలని, బి.సి. రుణానికి దరఖాస్తు చేసుకున్నారని తిరుపతి టౌన్ బదులు చిత్తూరు అని సరిచేయాలని, నగరపాలక సంస్థ ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న నా భర్త మ ృతించాడని, తన కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలని, టీడీఆర్ బాండ్లు ఇప్పించాలని, టిటిడి పరిపాలనా భవనం పక్కన వేసిన రోడ్డును పూర్తిగా ఏర్పాటు చేయాలని, దేవాలయం పక్కన అక్రమంగా పైప్ లైన్ పగలగొట్టి పిల్లర్లు వేస్తున్నారని పరిశీలించాలని, ప్రకాశం పార్కు వాకింగ్ టాక్ గుంతలు సరి చేయాలని, జిమ్.పరికరాలు మరమ్మత్తులు చేయాలని, మొక్కలు విరివిగా నాటాలని, జ్యోతి థియేటర్ బస్టాప్ వద్ద మురుగు కాలువ సరి చేయాలని, చెన్నారెడ్డి కాలని ప్రభుత్వ స్కూల్ వద్దు చెత్త వేయకుండా చూడాలని కోరరాని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డిసిపి మహాపాత్ర, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

# కలెక్టరేట్ లోని కార్యాలయాలు , పరిసరాలు పరిశుభ్రముగా ఉంచాలి...

## జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ...

**కర్నూలు పల్లె వెలుగు** ..కలెక్టరేట్ లోని కార్యాలయాలు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయ సముదాయం లోని కార్యాలయాల అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి కోరారు.

సోమవారం సాయంకాలం డిఆర్ఓ ఛాంబర్ లో కలెక్టరేట్ లోని కార్యాలయాల అధికారుల సమావేశం నిర్వహించి అన్ని కార్యాలయాలలో ఫైల్స్ దుమ్ము – ధూళి , బూజు లేకుండా చూసుకోవాలని అందుకు కార్యాలయంలోని అటెండర్ లను బాధ్యులుగా చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు కార్యాలయాల వెలుపల కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ముఖ్యంగా కాంప్లెక్స్ లోని మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తులలో ఉన్న కార్యాలయాల కిటికీ ల నుండి చెత్త బయటకి వేస్తున్నట్లు తెలుస్తున్నది , కాబట్టి ఆ కార్యాలయాల అధికారులు ఆ విధంగా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని క్యాంటీన్ నిర్వా హకులు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మరియు జంతువులను ఆకర్షించే విధంగా తినుబండారాలు పడవే యరాదని ఆ విధంగా చేయనిచో వారిని ఖాళీ చేయించవలసి వస్తుందని హెచ్చరించారు.కలెక్టర్ కార్యాలయాల సముదాయం ను పరిశుభ్రంగా ఉంచే సూచనలు తెలుపు సైన్ బోర్డులు మరియు అవసరమైన ప్రదేశాలలో డస్ట్ బిన్ ల ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టరేట్ ఏవో జయశ్రీ ని ఆదేశించారు.



ఈ సమావేశానికి ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిపిఓ భాస్కర్, డి సి ఓ రామాంజనేయులు ,డి ఆర్ డి ఎ పిడి వెంకటరమణయ్య, కలెక్టరేట్ ఏవో జయశ్రీ , ఇతర కార్యాలయాలు పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

# శివోహం ఆధ్వర్యంలో అన్నప్రసాద సేవ

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి :3** ప్రొద్దుటూరు: స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా సోమవారం పట్టణానికి చెందిన నవీన్, నమ్రతల వివాహ మహోత్సవం సందరరేగా వారి సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 800 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా సశివోహం అన్నప్రసాద సేవ సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఏర్పాటు లక్ష్యం ప్రతి వారం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, అన్నప్రసాదం అందించడమే అన్నారు. తమ సేవలు మరిన్ని రోజుల పాటు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ మురుకూటి



సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష? నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాదానికి వితరణ

**శ్రీశైలం మార్చి 3 పల్లె వెలుగు** 03.03.2025 శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ. 1,01,116 /- లను శ్రీ వంగాల మోహన్ రెడ్డి, నల్గొండ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు ఎం. మల్లికార్జునకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి



## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 102 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**



**కర్నూలు పల్లె వెలుగు** ...కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రకఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియసోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) వాట్సాప్ లో తెలియని వ్యక్తులు లింక్ పంపారు. లింక్ ను క్లిక్ చేసిన తర్వాత స్టాక్ ఇన్విస్టిమెంట్ అని, బ్లాక్ ట్రేడింగ్ అని, %ఖూ% సబ్ స్క్రిప్షన్ వంటి వాటితో నమ్మించి పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని చెప్పి రూ. 42 లక్షలు కట్టించుకుని డబల్ చేసి రెట్టింపు మొత్తం ఇస్తామని చెప్పి సైబర్ నేరగాళ్ళు మోసం చేశారని కర్నూలు, బి.క్యాంపుకు చెందిన ఒక బాధితురాలు ఫిర్యాదు చేశారు. 2) నా చిన్న కుమార్తె మరియు పెద్ద కుమార్తె , అల్లుడు ఆస్తి కోసం , పెన్షన్ కొరకు చాలా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, గఫూర్ నగర్ కు చెందిన ఎస్. సుబ్బారావు ఫిర్యాదు చేశారు. 3) 30 గొర్రెలు దొంగతనం చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని సి. బెళగల్ మండలం, పొలుకల్లు గ్రామానికి చెందిన పలుదొడ్డి జమ్మన్న ఫిర్యాదు చేశారు. 4) ఇంటికి రస్తా ఇవ్వకుండా ఇంటిని నిర్మిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పులికొండ గ్రామానికి చెందిన పత్తికొండ మండలం కు చెందిన బోయ లక్ష్మీఫిర్యాదు చేశారు. 5) ఇంటి ప్రక్కన కొందరు వ్యక్తులు కలిసి స్థలాన్ని ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని నందవరం మండలం, నందవరం గ్రామానికి చెందిన సావిత్రమ్మ ఫిర్యాదు చేశారు. 6) అమడ గుంట్లగ్రామంలోని 6 ఎకరాల పొలాన్ని దస్తగిరి అనే వ్యక్తి కౌలుకు తీసుకొని కౌలు డబ్బులు ఇవ్వడం లేదని కర్నూలు , వెంకటరమణ కాలనీకి చెందిన ప్రభావతమ్మఫిర్యాదు చేశారు. 7) కుమారుడు కనిపించడం లేదని ఎమ్మిగనూరు మండలం, కందనాతి గ్రామానికి చెందిన లక్ష్మీ దేవి ఫిర్యాదు చేశారు. 8) ఇంటి వెనకాల ఉన్న 4 దోను పైపులు పగులకొట్టిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని మద్దికెర మండలంకు చెందిన టైలర్ గిడ్డయ్య ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధరరేగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐ శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

## మార్చి 8న మహిళా దినోత్సవ ర్యాలీ ఏర్పాట్లకు అధికారులు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 3, పల్లె వెలుగు** భీమవరం పట్టణంలో మార్చి 8న భారీగా మహిళా దినోత్సవ ర్యాలీ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు సూచించారు. మార్చి 8న మహిళా దినోత్సవంలో భాగంగా భారీగా ర్యాలీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా దినోత్సవ ర్యాలీ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు, స్వఛరేద సంస్థల ప్రతినిధులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళ పండుగగా పేర్కొనే మహిళా దినోత్సవం రోజున ప్రభుత్వ శాఖలు, స్వఛరేద సంస్థల భాగస్వామ్యంతో ప్రకాశం చౌక్ నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు సుమారు వెయ్యి మంది వివిధ వర్గాల మహిళలు, విద్యార్థినులతో భారీ ర్యాలీ, సాంస్క ృతిక కార్యక్రమాలు, విద్యార్థినులచే ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుకు సన్నాహక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో ఐసిడిఎస్, డిఆర్డిఏ, మెప్మా, వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖల మహిళ సిబ్బంది, వివిధ స్వఛరేద సంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థినులు మహిళా దినోత్సవ ర్యాలీలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిఎంహెచ్వో బి.బాను నాయక్, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, ఐసిడిఎస్ నోడల్ అధికారి విజయలక్ష్మి, లైన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్ క ృష?ంరాజు, వెస్ట్ బెర్రీ డైరెక్టర్ ఎన్.మహేష్ వర్మ, ప్రముఖ సంఘ సేవకులు కంతేటి వెంకటరాజు, మెప్మా, వ్యవసాయ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లోని అక్రమ హోర్డింగులపై హైడ్రా కమిషనర్ కీలక ఆదేశాలు



హైదరాబాద్ నగరంలోని అక్రమ హోర్డింగులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అనుమతులు లేని ప్రకటనల హోర్డింగులను తొలగించాలని ఆదేశించారు. అనుమతులు లేని హోర్డింగులను యాడ్ ఏజెన్సీలే స్వయంగా తొలగించాలని స్పష్టం చేశారు. అనుమతులు లేని హోర్డింగులను తొలగించేందుకు వచ్చే ఆదివారం వరకు గడువు ఇస్తున్నట్లు యాడ్ ఏజెన్సీలకు తేల్చి చెప్పారు. నిబంధనలను ఉల్లంఘించి ఏర్పాటు చేసిన హోర్డింగులను ఆ తర్వాత హైడ్రా తొలగిస్తుందని స్పష్టం చేశారు. అక్రమ హోర్డింగుల తొలగింపులో ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు.

# అర్హులైన పేద వారికి న్యాయం చేస్తాం .

## సి.పి.ఐ. ప్రతినిధి బృందంకు బద్వేల్ ఆర్డీవో హామీ..!

బద్వేల్ మార్చి 03 పల్లె వెలుగు బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ. ఎస్టీ. బీసీ. ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన నిరుపేదలు గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు లేక పొట్ట చేత పట్టుకుని కుటుంబంతో సహా పట్టణ ప్రాంతాలకు వలస వచ్చి పట్టణంలో కూలి పనులు చేసుకుంటూ బద్వేలు పట్టణం రూరల్ పరిధిలో ఉన్న పీపీ కుంట. సి. కొత్తపల్లి. బాకరాపేట. ల నందు ప్రభుత్వ భూముల నందు పూరి గుడిసెలు. నివాస గృహాలు. ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేద ప్రజలకు ఉన్న చోటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి గాలి చంద్ర. ఆధ్వర్యంలో సోమవారం ఆర్డిఓ కార్యాలయం నందు సిపిఐ ప్రతినిధుల బృందం బద్వేల్ ఆర్డిఓ పి. చంద్రమోహన్ కు వినతిపత్రం అందించారు. ఈ సందరరేగా ఆర్డీవో మాట్లాడుతూ బద్వేల్ పట్టణం మరియు రూరల్ పరిధిలో ప్రభుత్వ స్థలాలు నందు నివాసాలు ఉన్న ప్రాంతాలను అధికారులతో కలిసి స్వయంగా పరిశీలిస్తానని అర్హులైన పేదలకు న్యాయం చేయడమే ప్రభుత్వం యొక్క లక్ష్యం అని తెలిపారు. నివాస గృహాలకు అనువైన స్థలం అయి ఉంటే ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా అధికారులు ప్రతి గృహాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో విచారించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

గత 11 రోజులు గా పి.పి.కుంట. సి. కొత్తపల్లి. భాకరాపేట. ప్రాంతాల నందు ఉన్న నివాసితులు తమ ఆరోగ్యాలను సైతం ఫణంగా పెట్టి 11 రోజులు గా రిలే



నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారని వీరికి బాసటగా ప్రభుత్వం నిలబడి న్యాయం చేయాలని సిపిఐ ప్రతినిధి బృందం కోరింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డమాను వీరశేఖర్. పి.చంద్రశేఖర్. పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు. రూరల్ కార్యదర్శి ఎన్. ఇమ్మానుయేల్. ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్. రవికుమార్. చెన్నయ్య. జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. విజయలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదల రుణం తీర్చుకోండి

## సీపీఐ రాష్టకార్యవర్గ సభ్యులుకె. రామాంజనేయులు

## ప్రభుత్వం ఇస్తే రెండు సెంట్లే ఎర్రజెండాలు పాతితే మూడు సెంట్లు ఆక్రమిస్తాం....

## సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు...

ఆత్మకూరు మార్చి 03 పల్లె వెలుగు పట్టణ ప్రాంతాల్లో అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వాలు ఇళ్ల స్థలాలు ఇవ్వక 15 సంవత్సరాలు అవుతుందని తక్షణమే అర్హులైన నిరుపేదలకు రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ప్రభుత్వం ఇస్తే రెండు సెంట్లు ఎర్రజెండాలు పాతితే మూడు సెంట్లు ఆక్రమిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా నాయకులు ఎం. రమేష్ బాబు లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం పేదలకు ఇళ్ల స్థలాల



సాధనకై సిపిఐ తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్ అధ్యక్షతన పట్టణం లోని గౌడు సెంటర్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు లబ్ధిదారులతో ర్యాలీ నిర్వహించి స్పందన వద్ద ధర్నా నిర్వహించి తహసీల్దార్ రత్న రాధిక కు 1000మంది ఇళ్ల స్థలాల అర్జీదారులతో సమర్పించారు. ఈ సందరరేగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు ఆత్మకూరు పట్టణంలో వేలాదిమంది ఇల్లు లేని నిరుపేదలు పూరి గుడిసెల్లో అద్దె భవనాల్లో నివసిస్తూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గత అనేక సంవత్సరాల నుండి పాలక ప్రభుత్వాలు పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడంలో విఫలం చెందాయని గత ప్రభుత్వంలో రాజకీయ కనుసనల్లో ఇళ్ల స్థలాల పంపిణీ జరిగిందని ఇంకా అనేకమంది నిరుపేదలు ఇళ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. పట్టణంలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి పేదలకు పంపిణీ చేయాలని రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో మంత్రులు ఇళ్ల స్థలాల విషయంపై స్పందించాలని ప్రతి పట్టణంలో గ్రామీణ ప్రాంతాల్లో వందలాదిమంది నిరుపేదల జిల్లా స్థలాలపై ఉద్యమ బాట పట్టారని వారన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలు చేయకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లస్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అర్హులైన వారిని గుర్తించి సానుకూలంగా ఇస్తే రెండు సెంట్లు అని నిర్లక్ష్యం చేసి మోసం చేయాలని చూస్తే ఎర్రజెండాలు పాతి మూడు సెంట్లు ఆక్రమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పెరిగిన అన్ని రకాల వస్తువులకు అనుగుణంగా గృహ నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చే నాలుగు లక్షలు ఏ ములకు సరిపోవన్నారు.. పోయే రోజుల్లో ఇళ్ల స్థలాల సాధనకై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ కొత్తపల్లి మండల కార్యదర్శి వెంకట శివుడు ఆత్మకూరు పట్టణ కార్యదర్శి అహ్మద్ హుస్సేన్ పట్టణ నాయకులు చాందు బాషా,లల్లు,యేసేపు మహిళా సమైక్య నాయకులు మూర్తుజాబీ,స్వాతి, ఏఐటియుసి పట్టణ నాయకులు షేక్షవలి, ఖాదర్,సురేష్,శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పెట్టుబడుల కోసం.. భాగస్వామ్యం ఎంతో అవసరం

## డిసిసి, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు

కడప, చీఫ్ బ్యూరో మార్చి 3 పల్లె వెలుగు వ్యవసాయంలో అధునాతన సాంకేతికతను అవసరమైన పెట్టుబడుల కోసం రైతులకు ఎళ్లీళ్ల సహకారం అందించాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరిబ్యాంకు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ (%ణజజ%), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (%ణూ=జ%) బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఎళ్లీళ్ల లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రుణాలు అందించడంలో సెప్టెంబర్ మాసంతానికి గాను.. వైఎస్ఆర్ జిల్లా పురోగమనంలో కొనసాగుతున్నందుకు బ్యాంకర్లను అభినందించారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే.. ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత... పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం వికసిత భారత్ లక్ష్య సాధనలో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర? ఆంధ్రప్రదేశ్ -2047 దిశగా వైఎస్ఆర్ జిల్లాను కూడా ముందుకు నడిపించాలన్నారు. అందుకుగాను.. "వైఎస్ఆర్ విజన్ యాక్షన్ ప్లాన్ 2024-29" ప్రకారం జిల్లాను ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అన్ని రంగాల అభివృద్ధికి అపారమైన వనరులు ఉన్న ఆకాంక్ష జిల్లాను రాష్ట్ర, దేశ అభివృద్ధితో పాటు.. గ్లోబల్ ఎకానమీలో కీలక స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. డిఆర్డీఏ, మెప్మా శాఖల అధికారులు స్వయం సహాయక సంఘాల్లో ఆసక్తిని, బిజినెస్ స్కిల్స్ ను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం బ్యాంకర్లు పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అందించి.. ఆర్థిక చేయుతనిచ్చి.. జిల్లాను ఆకాంక్ష జిల్లా లక్ష్య సాధనలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు. సేంద్రియ సాగుబడిలో పండించిన పంట దిగుబడులకు మంచి ఆదరణ లభిస్తుందని.. ఎలాంటి హానికరం లేని నేచురల్ ఫార్మింగ్ ద్వారా వ్యవసాయ సాగుబడిని పెంచే అన్ని రకాల అధునాతన పద్ధతులకు అవరసమైన సాంకేతిక మౌలిక సదుపాయలను సమకూర్చుకునేందుకు రైతులకు అవసరమైన రుణాలను అందించేలా బ్యాంకర్లు ప్రోత్సహించాలన్నారు. ఆ సందరరేగా.. రాజస్థాన్ రాష్ట్రంలోని ఓ కుగ్రామంలో అధునాతన సాంకేతికతను జోడించి.. సహజ పద్ధతుల్లో వ్యవసాయ సాగును చేస్తూ కోట్ల రూపాయల ఆదాయాన్ని గడిస్తున్న... రైతుల విజయ గాధను ఆన్ లైన్ ద్వారా ప్రదర్శించి ఆ దిశగా.. జిల్లా రైతులను ప్రోత్సహించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. భవిష్య తరాలకు ప్రకృతి వ్యవసాయం యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా కడప సమృద్ధి కార్యక్రమంలో భాగంగా.. జిల్లాలోని ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను, రైతులను గుర్తించి.. వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళను గ్లోబల్ బిజినెస్ ఉమెన్స్ గా ప్రోత్సహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు.




అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. అభివృద్ధి తిరోగమనంలో ఉన్న ఆయా బ్యాంకు శాఖలు అందుకు కారణాలను తెలియజేయాలన్నారు. అలాగే.. బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్టాండప్ ఇండియా", ముద్ర, గ్రామీణ ఖాదీబోర్డు వంటి ప్రభుత్వ పథకాలతో పాటు.. పంట రుణాలు, విద్యా రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై.. ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ముందుగా.. జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్ధనం... డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని ఆయా శాఖల అధికారులు కలెక్టర్ కి వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 2024 డిసెంబర్ 31వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.17,939 కోట్లకు గాను.. రూ.17,471 కోట్ల మేర రుణాలు మంజూరు చేసి 97.39% ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, రిజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ నవీన్ కుమార్, కెనరా బ్యాంకు ఏజిఎం మురళి మోహన్, ఎస్బిఐ ఎజిఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, యూబీఐ ఎజిఎం లక్ష్మీ తులసి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, కెడిసిసి సీఈఓ రాజమ్మ, డిఆర్డీఏ పిడీలు ఆనంద్ నాయక్,పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, వసాయ అనుబంధశాఖల అధికారులు, డిక్కీ, సిక్కి కో.ఆర్డినేటర్లు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొ న్నారు.

# నాటు సారా నిర్మూలిద్దాం... ప్రజల ఆరోగ్యాన్ని కాపాడదాం.

నందికొట్కూరు మార్చి 3పల్లె వెలుగు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ప్రజలు ఆసాశ్రీయ పద్ధతుల్లో తయారు చేసే నాటు సారా సేవించి ఆరోగ్యాలు పాడు చేసుకోకూడదని వాటికి దూరంగా ఉండాలని కర్నూల్ అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆర్ హనుమంతరావు ప్రజలకు సూచించారు. సోమవారం నందికొట్కూరు మండల పరిధిలోని కొల్ల బావ పురం గ్రామంలో నవోదయం 2.0 కార్యక్రమం పై ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు, ఎస్సై జప్రుల మరియు పోలీస్ శాఖ ఎస్సై తిరుపాల్ ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్ హనుమంతరావు హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రజలు నాటు సారా సేవించడం వల్ల సాంఘికంగా, ఆర్థికంగా నష్టాలని ఎదుర్కొంటూ ఎన్నో దుఠరే జీవితాలను గడుపుతున్నారని, అలాంటి వారిలో మార్పు తెచ్చేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో నాటుసారా తయారు చేయడం విక్రయించడం చట్టరీత్యా నేరమన్నారు. నాడు సార నిర్మూలనే ధ్యేయంగా నాటు సారా దుష్ప్ర ప్రభవాలపై ప్రజలను చైతన్యవంతులు ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. నాటసారకు బానిసలు కావద్దని ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివన్న ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బంది , మరియు బ్రాహ్మణ కొట్కూరు పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# దుమ్ము ధూళి, ఇరుకు ఇబ్బందుల నుండి మమ్మల్ని ,మా వాహనాలను రక్షించండి మహాప్రభో..



ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి :3 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు రైతు సంఘాల ఏవి రమణ డిమాండు. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు ,రమణ మాట్లాడుతూ రోడ్డు భవనాల శాఖ పొద్దుటూరు డివిజన్ పరిధిలో ఉన్న ఆయా పట్టణాల షాప్ యజమానులు, లీజ్ నిర్వాహకులు మరి ముఖ్యంగా ప్రొద్దుటూరు ,మైదుకూరు ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా ట్రాఫిక్ రూల్స్ ను ఏమాత్రం పట్టించుకోకుండా మున్సిపాలిటీ చట్టాలను తుంగలో తొక్కే విధంగా పరిశుభ్రతను ఏమాత్రం పాటించుకోకుండా రోడ్డును కబ్జా చేసి వ్యవహరిస్తున్నారని సంబంధిత అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృషా?రెడ్డి గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు, రైతు సేవా సమితి నాయకులు ఏవి రమణ గారు రామానుజన్ రెడ్డి గారు కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన అధికారులు తక్షణమే మున్సిపాలిటీ బృందానికి, పోలీస్ యంత్రాంగానికి సమాచారం ఇచ్చి ప్రజలకు ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా తగు చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది .

## స్నేహితుడి పిల్లలకి 50 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందజేసిన 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు



రుద్రవరం ప్రతినిధి మార్చి 3 పల్లె వెలుగ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2002 నుండి 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ తో చదివిన రెడ్డిపల్లె కు చెందిన నాగశేషు అనే విద్యార్థి కొన్ని రోజుల క్రిందట అనారోగ్యంతో మరణించాడు. అతనికి ఒక కుమార్తె మరియు ఇద్దరు కుమారులు ఉన్నారు. స్నేహితుడి మరణవార్త తెలుసుకున్న 2002 నుండి 2007 వ సంవత్సరం పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయంగా 51500 రూపాయలు పాప పేరు మీద పోస్టాఫీసు లో డిపాజిట్ చేసి పిల్లల తల్లికి అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గతంలో లో కూడా తమ తోటి విద్యార్థులను ఆపద సమయంలో అండగా ఉన్నామని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశీం, సురేంద్ర, మహేష్ రెడ్డి, నేపాల్ రెడ్డి, నరసింహ, మస్తాన్, లక్ష్మీనారాయణ, నాగేంద్ర, హుసేని, బాల చౌడయ్య, ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, బాలుడు, బాలా వెంకటయ్య, వెంకట రమణ, రాజేంద్ర, మా బాషా తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాగతంగా పార్టీ నిర్మాణన్ని పాటిష్టం చేసే దిశగా అడుగులు,

ప్రొద్దుటూరు పల్లె వెలుగ మార్చి :3 ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచే తొలి అడుగు : కడప జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి గారులి ఇవాళ ప్రొద్దుటూరులోని వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి గారి ఇంటికి విచ్చేసిన జిల్లా అధ్యక్షులు శ్రీ పి. రవీంద్రనాథ్ రెడ్డి గారు స్థానిక నాయకులతో మరియు నూతనంగా పదవులు పొందిన వారితో సమావేశం అయ్యారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతీ నాయకుడు , మరియు కార్యకర్తలు శక్తివంచన లేకుండా అధికారపక్షం వారు చేసే మోసాలను ప్రజలకు క్షేత్రస్తాయిలో తెలియచేస్తూ ముందుకు సాగాలని, అందుకు జగన్ మోహన్ రెడ్డి గారి సారాథ్యంలో మేమంతా మీకు తోడుంటామని భరోసా కల్పించారు, అంతగాక ఈ 9 నెలల్లో తెలుగుదేశం పార్టీ నుంచి ఏ కార్యకర్తకు, మరియు నాయకులకు ఇబ్బంది కలిగి ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే అలాంటి ఇబ్బందులను తొలగిస్తామని, తిరిగి 2వ సారి ముఖ్యమంత్రి గా శ్రీ వై యస్ జగన్ మోహన్ రెడ్డి గారిని, 3వ సారి వై.యస్.ఆర్.సి.పి ఎమ్మెల్యే గా శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి గారిని గెలిపించి మీ గౌరవాన్ని తిరిగి అందించడమే తమ లక్ష్యం అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు గారు, మునిసిపల్ వైస్ చైర్మన్ లు శ్రీ చింతకుంట ఖాజా మొహిద్దీన్ గారు, శ్రీ పాతకోట బంగారు రెడ్డి గారు, వై.యస్.ఆర్.సి.పి పట్టణ అధ్యక్షులు శ్రీ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి గారు, పలువురు కౌన్సిలర్లు మరియు నాయకులు పాల్గొన్నారు

## ఈనెల 6న బురారెడ్డి పల్లె లో మస్తాన్ స్వామి కందూర్ మహెూత్సవం

దొర్నిపాడు మార్చి 3 పల్లె వెలుగు దొర్నిపాడు మండలంలోని బురారెడ్డి పల్లె గ్రామంలో ఈ నెల 6తేదీన గ్రామ పెద్దలు ప్రజల సహకారంతో గ్రామంలో కొలువైన మస్తాన్ స్వామి కందూరు మహెూత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు ప్రజలు తెలిపారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాలుగా గ్రామంలో మస్తాన్ స్వామి కందూర్ మహెూత్సవాన్ని ప్రజలు పెద్దల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు స్వామివారికి జెండాలతో గంధమును మేళ తాళాలతో తీసుకువెళ్లి ఉత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు ఈ వేడుకలను చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జి పుల్లారెడ్డి ,కృషా?మూర్తి ,భాస్కర్ నాయుడు, గ్రామ ఉప సర్పంచి సుబ్బయ్య, మోహన్ రావు న్యాయవాది కాకర్ల రమేష్ చౌదరి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పమాదం నివారణకు కఠిన చర్యలు..

## ట్రాఫిక్ డి.ఎస్.పి. రామకృషా?చారి

తిరుపతి చీఫ్ బ్యూరో మార్చ్ 3 పల్లె వెలుగు తిరుపతి ప మాదాల నివారణకు కఠినమైన చర్యలు చేపట్టడం జరుగుతున్నదని ట్రాఫిక్ డిఎస్పి. రామకృష? చారి సోమవారం తెలియజేశారు. ఈ సందరరేగా డీఎస్పీ మాట్లాడుతూ తిరుచానూరు నుండి హైవేపై ఆపోజిట్ గా వాహనాలు నడుపుతున్న 25 మంది దిశక్ర వాహనదారులకు తో పాటు ఒక ఆటో ను సీజ్ చేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడపడంతో పాటు సెలోఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు సిఐ. సునీల్ ట్రాఫిక్ సిఐ. భాస్కర్ నాయక్,, ఎస్సై. సాయి చౌదరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పల్లె వెలుగు
మంగళవారం 04-03-2025

# వన్య ప్రాణుల సంరక్షణ మన అందరి బాధ్యత




## -విద్యార్థులతో వన్య ప్రాణుల సంరక్షణపై అవగాహన ర్యాలీ ఘనంగా ప్రపంచ వన్య ప్రాణుల సంరక్షణ దినోత్సవం

**కొత్తపల్లి:- (పల్లె వెలుగు** అంతరించిపోతున్న వన్యప్రాణులను సంరక్షించడం మన అందరి బాధ్యత అని యాంటీ పోచింగ్ రేంజ్ అధికారి రామకోటి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రపంచ వణ్య ప్రాణుల సంరక్షణ దినోత్సవం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జ్యోతి స్వరూప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో విద్యార్థులకు అంతరించిపోతున్న వన్యప్రాణులు, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం పాఠశాల నుంచి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ మార్పులు, విపత్తులు, మానవ కార్యకలాపాల వల్ల ఎన్నో ప్రాణులు కనుమరుగవుతున్నాయన్నారు. అటువంటి జీవ జాతులను రక్షించాలనే ఉద్దేశంతో ప్రజలకు, విద్యార్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉనికి కోల్పోతున్న వన్యప్రాణులు. ఇతర జీవుల పునరుద్ధరణ, సంరక్షణ ప్రయత్నాలకు ప్రాధాన్యం పెంచాలన్నది ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం ముఖ్య ఉద్దేశమన్నారు. మనదేశంలోనూ చాలా వన్యప్రాణులు అంతరించిపోయే దశలో ఉన్నాయని అంతర్జాతీయ ప్రకృతి సంరక్షణ సంస్థ (ఐయూసీఎన్) జాబితా సూచిస్తోందన్నారు. మంచు పర్వతాల్లో తిరిగే చిరుతపులి, బెంగాల్ టైగర్, ఆసియా సింహం, ఆసియా ఏనుగు. కింగ్ కోబ్రా, ఇండియన్ పాంగోలిన్, ఐద్గమృగం వంటివి ఎన్నో ఆ జాబితాలో ఉన్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా మొక్కలు, జంతువులు, సరీసృపాలు పెద్దసంఖ్యలో జాతులు



అంతరించిపోయే దశలో ఉన్నట్లు ఐయూసీఎన్ స్పష్టం చేస్తోందన్నారు. మానవ కార్యకలాపాల కారణంగా తలెత్తే ప్రమాదాలు, వేట, సముద్రంలో మితిమీరిన చేపల వేట, భూతాపం వంటివీ ముప్పునకు కారణమవుతున్నాయన్నారు. తొమ్మిది క్షీరద జాతులు, 18 రకాల పక్షులు, 26 సరీసృప జాతులు తదితరాలతో మొత్తం 73 జాతుల మనుగడ ప్రమాదంలో అధ్యాయనాలు చెబుతున్నాయన్నారు. మనందరం భాధ్యతగా వన్యప్రాణులను రక్షించుకొనేందుకు ముందుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్లు శివతాగయ్య, మహేశ్వరమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు బిడ్డ నుంచి ఎస్సైగా నాగ కీర్తన.

**పల్లె వెలుగు - వెలుగోడు :** పేద వ్యవసాయ కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు చదివిన నాగ కీర్తన సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపికయ్యారు. వెలుగోడు మండలం గుంత కందాల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు వ్యవసాయ పనులు చేసుకుంటూ తన కూతురును ఉన్నత చదువులు చదివించారు . నాగ కీర్తన 10వ తరగతి వరకు వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యను అభ్యసించారు. ఇప్పుడు సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపికయ్యారు. తన కుమార్తె దిగ్విజయంగా అనంతపురం నందు పోలీసు శిక్షణ కళాశాల లో ప్రాదమిక శిక్షణ పూర్తి చేసుకొని, కడప జిల్లా కి సబ్ ఇన్స్పెక్టర్గా నియమించబడడం సంతోషదాయకమని తండ్రి అన్నారు. తమ పాఠశాలలో చదివి ఎస్సైగా ఎంపిక కావడం గొప్ప విషయం అని మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మం నాయక్ తండ్రి కూతుళ్ళను మండల రిసోర్స్ పర్సన్ భవనము నందు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి మిఠాయి తినిపించి జ్ఞాపికను అందజేశారు. కుటుంబ సభ్యులు ,గ్రామస్థులు అభినందించారు.





## ఆధ్యాత్మిక చింతనను పెంచేందుకు భగవద్గీత తోడ్పాటు



**కొత్తపల్లి: (పల్లె వెలుగు** మనషుల్లో ఆధ్యాత్మిక చింతనను పెంచేందుకు భగవద్గీత ఎంతగానో తోడ్పాటు నిస్తుందని త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక చింతలపల్లి, ఆత్మకూరు కమిటీల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మునిదాసులు అన్నారు. సోమవారం మండలంలోని ఎదరుపాడు. కొత్తమాడుగుల గ్రామాలలో త్రైతసిద్ధాంత భగవద్గీత ఇంటింటా పరిచయ కార్యక్రమం నిర్వహించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత చదివితో మనిషుల ప్రవర్తనలో మార్పులు, ఆద్యాత్మిక చింతన పెంపొంది మంచి మార్గంలో నడుస్తారన్నారు. ఈ పరిచయ కార్యక్రమంలో భాగంగా యోగి ప్రభోదానంద యోగ పీఠం స్థాపించిన శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి రచించినటువంటి 100 ఆధ్యాత్మిక రచనలను పంపిణీ చేశామన్నారు. ప్రతి ఒక్కరు భగవద్గీత చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు సంజీవ, పార్థసారథి, చక్రపాణి, మనోహర్, నాగమద్దిలేటి, శేషన్న, భాస్కర్, పార్వతమ్మ, వెంకటేశ్వరమ్మ, నాగలక్ష్మీ, మరియమ్మ. లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల రోడ్ల సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం....

### గ్రామీణ ప్రాంతాల రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎంపీడీవో కార్యాలయం ముందు.... డివైఎఫ్ఐ ధర్నా




**(పల్లె వెలుగు** )మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో అధ్వానంగా ప్రజానీకానికి తీవ్ర ఇబ్బందికరంగా మరియు ధ్వంసమైన రోడ్లని కొత్త రోడ్డును వేయడంలోనూ మరమ్మత్తులు చేయడంలోనూ ప్రభుత్వం విఫలమైందని ఈ నేపథ్యంలోనే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామీణ ప్రాంతాల లింక్ రోడ్లను వెంటనే నూతన రోడ్లు వేయడం మరమ్మతులు చేసే పనులు ప్రారంభించాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కే శ్రీనివాసులు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ లు డిమాండ్ చేశారు సోమవారం నాడు భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ )మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్ల నిర్మాణం మరవతులకై స్థానిక ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఆందోళన నిర్వహించారు అంతకుముందు స్థానిక బస్టాండ్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు డివైఎఫ్ఐ కార్యకర్తలు మరియు ఆయా గ్రామాల ప్రజలు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు ఈ సందరరేగా డివైఎఫ్ఐ మండల నాయకులు పెద్దయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కే శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్ , వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ బాషా, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ లో మాట్లాడుతూ మండలంలోని రోడ్లు పూర్తిగా ధ్వంసమై రవాణాకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్న పాలకులు పట్టించుకోవడంలేదని కూటమి ప్రభుత్వం మా ప్రాధాన్యత రోడ్లకే అని చెప్పిన అమలులో మాత్రం వెనకబడుతున్నారని వెంటనే మండలంలోని రోడ్ల నిర్మాణం కోసం యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా అవసరాలకు రవాణా వ్యవస్థ కీలకమైంది, గ్రామీణ ప్రాంతాల రోడ్లు మెరుగ్గా ఉండటం వలన అన్ని రకాల రవాణా అవసరాల, అత్యవసర పరిస్థితులలో ఉపయోకరంగా ఉంటుంది ప్రజాజీవనంలో రవాణా వ్యవస్థ అత్యంత కీలకమైంది. మండల కేంద్రం మరియు ఇతర ప్రధాన ప్రాంతాలకు మండలంలోని 44 గ్రామాల నుండి రవాణా సౌకర్యం అస్తవ్యస్తంగా ఉంది ప్రధానంగా ఈదుల బండ నుండి బేతపల్లి ,బండపల్లి రోడ్డు దశాబ్ద కాలంగా నూతన నిర్మాణం కు మరమ్మతులకు నోచుకోగా వేలాదిమంది రవాణా సౌకర్యానికి ఆటంకిగా, తీవ్ర ఇబ్బందికరంగా మారింది పలు ప్రమాదాలకు నిలయమైంది అదేవిధంగా కప్పట్రాళ్ల- నెల్లిబండ- బండగట్టు కు సంబంధించిన రోడ్డు పూర్తిగా ధ్వంసమై అయినా ప్రభుత్వం పట్టించుకునే పాపాన పోలేదు అదేవిధంగా మండలంలో పెద్ద గ్రామమైన తెర్నేకల్ కు పోవాలంటే పుల్లాపురం నుండి వాహనదారులకు చుక్కలు కనపడతాయని, కరివేముల నుండి తెర్నేకల్ మీదుగా బైలుప్పల వరకు రోడ్డు అద్వాన పరిస్థితిలో ఉంది అదే విధంగా దేవనకొండ -పల్లె దొడ్డి -జిల్లేడు బుడకల -మాదాపురం రోడ్డు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా ప్రమాదాలకు నిలయంగా ఉందని,అదేవిధంగా గుండ్లకొండ నుండి బంటుపల్లి రోడ్డు మరియు కరివేముల జిల్లేడు బుడుకల రోడ్డు కుంకనూరు పొట్లపాడు రోడ్లు దారుణంగా ఉన్నాయని కావున మండలంలోని రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని అందుకు తగ్గ నిధులు కేటాయించాలని ప్రజా రవాణాకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఎన్నికల సందరరేగా ప్రతి నాయకుడు మాట్లాడడం ఎన్నికల తర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారింది గ్రామీణ ప్రాంతాల రోడ్లను వెంటనే నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు, అనంతరం డిమాండ్ ల తో కూడిన వినతి పత్రాన్ని ఇన్చార్జి ఎంపీడీవో గారికి అందజేశారు ఈ కార్యక్రమంలో తెర్నేకల్ కుంకనూరు పొట్లపాడు బండగట్టు ప్రజలతో పాటుగా డివైఎఫ్ఐ మరియు ప్రజాసంఘాల నాయకులు యూసుఫ్ బాషా బజారి శ్రీనివాసులు సుధాకర్ రవీంద్ర లోకయ్య రమేష్ బలరాముడు మహేష్ రంగడు రాము రాయుడు రాముడు బండ్లయ్య డివైఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు

## బాల్య వివాహాలను అరికడదాం



**బనగానపల్లె మార్చి 3 పల్లె వెలుగు** బాల్యవివాహాలను అరికట్టేందుకు అందరం కృషి చేద్దామని పిల్లల అభివృద్ధి కార్యక్రమ అధికారిని ఉమా మహేశ్వరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మార్చి ఒకటి నుంచి ఎనిమిదో తారీకు వరకు ఐసిడిఎస్ ఉద్యోగులు మహిళా దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారము స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో బాల్యవివాహాల నిరోధక చట్టం పై అవగాహన కల్పించారు మనమందరము బాల్యవివాహాలను అరికట్టాల్సిన అవసరం ఉన్నదని సిడిపిఓ అన్నారు. తాసిల్దార్ నారాయణరెడ్డి బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం వయోజనులైన ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు.వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, వీఆర్వోలు, అంగన్వాడీ సూపర్వైజర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేవనకొండ ఆర్టీసీ బస్టాండ్ నందు మౌలిక వసతులు కల్పించాలి.

### బస్టాండ్ నందు మౌలిక వసతులు కల్పించడంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం.

### అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా.




**(పల్లె వెలుగు దేవనకొండ:-** మండల కేంద్రమైన దేవనకొండ ఆర్టిసి బస్టాండ్ నందు ప్రయాణి కులకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష,కార్య దర్శులు బి. రవికుమార్, ఎమ్.రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందరరేగా సోమవారం అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..మండల కేంద్రమైన దేవనకొండ ఆర్టీసీ బస్టాండ్ నందు మౌలిక వసతులు లేక గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు. వృద్ధులు, గరిణీలు, బాలింతలు మలమూత్ర విసర్జన కోసం బస్టాండ్ కి వెళ్తే అక్కడ సరైన సదుపాయాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 44 గ్రామాలకు కేంద్ర బిందువైన దేవనకొండ ఆర్టిసి బస్టాండ్ నందు వసతులు కల్పించాలని గతంలో అనేక మార్లు యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఆర్టీసీ అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోకపోవడం వల్ల ఆర్టీసీ బస్టాండ్ లో సమస్యలు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో దుర్గంధ భరితంగా ఉండడం వలన ప్రయాణికులు కూడా బస్టాండ్లో కూర్చోవడానికి విముఖత చూపడం పరిపాటిగా మారిందన్నారు. తక్షణమే సంబంధిత ఆర్టీసీ యాజమాన్యంతో మాట్లాడి దేవనకొండ ఆర్టీసీ బస్టాండ్ నందు మౌలిక సదుపాయాలు కల్పించి ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా తగు చర్యలు తీసుకునేలా చొరవ చూపాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మహబూబ్ బాషా, నరేష్, భాస్కర్, వీరాంజనేయులు, రామంజి, కృష?, చాంద్ బాషా, రవికుమార్, మధుబాబు, మిన్నల్లా తదితరులు పాల్గొన్నారు.

## నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా విస్తృతస్థాయిలో ఆలమూరు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నాటు సారా దుష్ప్రభావాల గురించి అవగాహన సదస్సు..

### ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్, నంద్యాల

**నంద్యాల జిల్లా బ్యూరో :-మార్చి 03 పల్లె వెలుగు** జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి, నంద్యాల ఎస్. రవి కుమార్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్, నంద్యాల పరిధిలోని నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా పాణ్యం మండలం, ఆలమూరు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించి నాటు సారాయి దుష్ప్రభావాలు గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం తో పాటు నవోదయం 2.0 సంబందించిన పాంప్లెట్ లను గ్రామం లో ప్రజలకు పంచుతూ నాటు సరయికి దూరంగా ఉండమని అవగాహన కల్పించడం జరిగింది. అలాగే, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, నంద్యాల వారి ఆధ్వర్యం లో పొగాకు చెట్టాలకు సంబంధించిన మీటింగ్ మరియు ర్యాలీ లో ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కూడా పాల్గొని యువతను పొగాకు మరియు ఇతరత్రా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మరియు వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన కలిగించడ్యామ్తో పాటుగా, స్కూల్స్, కాలేజీ లకు దగ్గరలో ఉన్నటువంటి జనరల్ స్టోర్ నందు చెట్టాల అమలు మరియు వాటిని పాటించని యెడల పడే శిక్షల గురించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. నాటు సారాయి, డ్రగ్స్ కి సంబంధీచినటువంటి ఏ సమాచారము అయిన తెలుపాలంటే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కాల్ చేయవచ్చునని మరియుప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, నంద్యాల - 9440902586ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్, నంద్యాల్- 7989409125 మాకు అయిన తెలుపవచ్చునని తెలుపడమైనది.

## సమస్యల పరిష్కారానికే పీజేఆర్ఎస్

**కొత్తపల్లి:(పల్లె వెలుగు** ప్రజా, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తుందని తాహసిల్దార్ ఉమారాణి అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో పి జె ఆర్ ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఇటువంటి సమస్య ఉన్న వెంటనే అధికారులకు దరఖాస్తుల రూపంలో తెలియజేయాలన్నారు. వాటిని వెను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు పనిచేస్తానన్నారు. పీజేఆర్ఎస్ లో భాగంగా ముగ్గురు రైతులు భూముల సర్వే కోసం, ఒక రైతు భూమిని ఆన్లైన్ చేయాలంటూ దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఈ రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించామన్నారు. సమస్య ఏదైనా వెంటనే పరిష్కారం చేస్తామన్నారు

## రైలు కిందపడి వ్యక్తి మృతి

**కుప్పం, మార్చ్ 3 పల్లె వెలుగు** చిత్తూరు జిల్లా కుప్పం మండల పరిధిలోని మల్లనూరు రైల్వే స్టేషన్ సమీపంలో తమిళనాడు వాసి మృతి చెందినట్లు కుప్పం రైల్వే పోలీసులు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం నాట్రంపల్లికి చెందిన సెల్వం చిన్నగౌండర్ (58) మద్యానికి బానిసై రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**మహానంది,మార్చి 3 పల్లె వెలుగు -** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మహానంది మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మొదట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ గంగా కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహానంది లోని ఓ ప్రైవేట్ లాడ్జిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.ఈ సందరరేగా ఉల్లి మధు మాట్లాడుతూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహానంది మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని తెలియజేశారు.అనంతరం మహానందిలోని గరుడ నందీశ్వరాలయం సమీపంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నరాల మౌలీశ్వర్ రెడ్డి ,తెలుగంగ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ క్రాంతి కుమార్ యాదవ్,ఆర్.ఎస్ గాజులపల్లె సర్పంచ్ అస్లాం భాష,సుదర్శన్ రెడ్డి,పాశం రాజు,రాముడు గౌడ్, గంగిశెట్టి మల్లికార్జున, పాటల శ్రీను,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని మహాశివరాత్రి ఆదాయం రూ.58 లక్షలు



**మహానంది, మార్చి3, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాల సందరరేగా శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి రూ.58,36,566 లక్షలు ఆదాయం లభించినట్లు ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గతేడాది రూ.56 లక్షల ఆదాయం రాగా ఈ ఏడాది రూ.2 లక్షలు అదనంగా వచ్చినట్లు తెలిపారు.అందరి సహకారంతో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు.అన్ని శాఖల అధికారులు సహకరించారని వివరించారు.మీడియా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవో మధు,దేవస్థానం ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి అర్జున శర్మ,ఉప ప్రధాన అర్చకులు జనార్ధన్ శర్మ,వేదపండితులు,దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం చేసి ప్రకృతిని కాపాడండి :యూనిట్ ఇన్చార్జి లోకేష్



**పల్లె వెలుగు మార్చి 03** డోన్ మండలం పరిధిలోని వెంకట నాయని పల్లె యూనిట్ కామ గాని కుంట్ల గ్రామంలో రైతు సేవ కేంద్రం నందు ఏడిఏ అశోకవర్ధన్ రెడ్డి కి ప్రకృతి వ్యవసాయంలో పండించినటువంటి కూరగాయలను యూనిటీ ఇన్చార్జి లోకేష్ ఆధ్వర్యంలో అందించడం జరిగినది. ఈ సమావేశంలో రైతు సేవ కేంద్రంలో రైతులతో మాట్లాడుతూ గ్రామంలోని పంటల వివరాలు పంటల సరళి గురించి రైతులకు వివరించారు,గ్రామంలో రైతుల పండించినటువంటి కూరగాయలను ఏ గ్రేడ్, ఏటీఎం మోడల్ పంటలను సందర్శించడం జరిగింది. వాటిలోని తెగుళ్ల ను గుర్తించి వాటి నివారణ చర్యలను ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో రైతులకు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏడిఏ అశోకవర్ధన్ రెడ్డి, యూనిట్ ఇన్చార్జి లోకేష్, ఐ సి ఆర్ పి లు ప్రసాద్, కృపావతి, హైమావతి, రైతులుపాల్గొన్నారు.

# తహసిల్దార్ చంద్రశేఖర్ పై చర్యలు తీసుకోవాలి



## ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ ధర్నా

**క్రిష్ణగిరి పల్లె వెలుగు మార్చి 3** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా క్రిష?గిరి మండలం అమకతాడు రెవెన్యూ పరిధిలోని మాదాపురం గ్రామంలో మాదిగలకు ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ ద్వారా సర్వే నంబర్ 759/%ూ%1 700/1 విస్తీర?ం 43 ఎకరంల 23 సెంట్లు భూమి 13 మంది మాదిగ కుటుంబాలకు కేటాయించింది. కేటాయించిన భూములను ఉన్నత కులాల వారు రాజకీయ బలంతో అక్రమంగా రెవెన్యూ అధికారుల సహకారంతో అడంగల్, వన్ బి నమోదు చేయించుకుని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అక్రమంగా నమోదు చేసిన వన్ బి అడంగల్ ను రద్దు చేసి బాధిత డి పట్టాదారుల పేర్లు వెబ్ ల్యాండ్ నందు నమోదు చేయాలని కలెక్టర్ ఆర్డీవో క్రిష?గిరి మండలం తాసిల్దార్ కు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అక్రమార్కులకు వెన్నుదన్నుగా నిలుస్తూ దళితుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్న క్రిష?గిరి మండలం తహసిల్దార్ చంద్రశేఖర్ పై విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు విధుల నుంచి తొలగించి మాదిగలకు కేటాయించిన భూములకు అక్రమంగా వెబ్ ల్యాండ్ నందు నమోదు చేసిన అడంగల్ వన్ బి ఉన్నతాధికారులు రద్దు పరిచి బాధిత పట్టాదారుల పేర్లు వెబ్ ల్యాండ్ నందు ఎక్కించి మాదిగలకు కేటాయించిన అసైన్మెంట్ భూమికి కర్నూల్ జిల్లా సర్వే ఏడి ద్వారా చుట్టుకొలతలు వేయించి హద్దులు ఏర్పాటు చేసి బాధిత డి పట్టాదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కర్నూల్ కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ఎస్ ధర్నా చేపట్టి అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం కలెక్టర్ కి సమర్పించడమైనది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూలు జిల్లా సిటీ ప్రెసిడెంట్ గోవింద్ మాదిగ ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు గిడ్డయ్య మాదిగ నంద్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు మాదిగ పత్తికొండ నియోజకవర్గం కన్వీనర్ రామాంజనేయులు మాదిగ ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా కార్యదర్శి



మద్దిలేటి మాదిగ జిల్లా కార్యనిర్వాకుడు మధు మనోహర్ మాదిగ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ పెదరాజు మాదిగ డోన్ నియోజకవర్గం అధ్యక్షులు సత్యం మాదిగ దేవనకొండ మండలం ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు మాదిగ వెల్దుర్తి మండలం అధ్యక్షుడు మద్దిలేటి మాదిగ బేతంచెర్ల మండలం అధ్యక్షుడు మాధవ్ మాదిగ క్రిష?గిరి మండలం అధ్యక్షుడు సుంకన్న మాదిగ తుగ్గలి మండలం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మాదిగ తుగ్గలి మండలం కార్యనిర్వాకుడు ప్రకాష్ మాదిగ దేవనకొండ మండలం కార్యదర్శి హరి మాదిగ తదితరులు పాల్గొన్నారు

## అహోబిలం దేవస్థానం నిత్య కైంకర్యానికి ముందుకు వచ్చిన దాతను అభినందించిన పీఠాధిపతి..



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 3 పల్లె వెలుగు** అహోబిలేశుని నిత్య కైంకర్యానికి అవసరమయ్యే కూరగాయలను శాశ్వతంగా దేవస్థానానికి అందించేందుకు ముందుకు వచ్చిన దాత మార్కెట్ ప్రసాద్ కు మఠం 46వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్రమహాదేశికన్ స్వామి అక్షతలను అందజేసి ఆశీర్వదించారు. శ్రీకార్యం స్వామి,పీఠాధిపతులు ఆదేశాల మేరకు దాత మార్కెట్ ప్రసాద్ శాశ్వత కైంకర్యానికి ముందుకు రావడం జరిగింది.ఈ మేరకు దాతకు గుర్తింపు పత్రాన్ని పీఠాధిపతి అందజేశారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగులను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

## ఎస్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు.

**నందవరం పల్లె వెలుగు మార్చి 3** రాష్ట్ర బడ్జెట్ నిధుల కేటాయింపులో ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించి ఎటువంటి నిధుల ఊసే లేదని, 2023 జూలై నుండి అమలు చేయవలసిన 12వ పీఆర్సీ ఇప్పటికే 20 నెలలు ఆలస్యమైనప్పటికీ, బడ్జెట్ లో పీఆర్సీ, ఐ.ఆర్ అమలు, డిఏ బకాయిల కొరకు నిధుల కేటాయింపులపై స్పష్టత ఇవ్వలేదని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్.టి.యు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) ఎమ్మిగనూరు తాలూకా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్/జిపిఎస్ కన్నా మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీపై బడ్జెట్లో ఎటువంటి ప్రకటన లేదన్నారు. అలాగే పాఠశాల విద్యకు గత సంవత్సరం 10.15% నిధులు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్లో 9.86% మాత్రమే నిధులు కేటాయించి, విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ప్రకటించిందని, నిధులు పెంచకుండా ఇది ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రకటించుటను స్వాగతిస్తున్నామన్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింపచేసి ప్రభుత్వ



విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎస్టీయూ నాయకులు బసవరాజు, బాబయ్య, యల్లప్ప, చంద్రశేఖర్, ఈరన్న, వెంకటరాముడు, సిద్ధ లింగమూర్తి, నాగరాజు, రామచంద్ర, శీలప్ప, శంకర్, రాముడు, చిన్న తిమ్మన్న, వీరేష్, పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న మూగ జీవాలు పట్టివేత.

### 65 పశువులు రాంపూర్ గోశాలకు తరలింపు

### నిందితులపై కేసు నమోదు ఎస్ఐ తాజుద్దీన్



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 3 పల్లె వెలుగు** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో అటవీ శాఖ కార్యాలయం చెక్ పోస్ట్ వద్ద ఆదివారం తెల్లవారు జామున ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి .ఐ పి ఎస్.ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా. చర్ల నుండి హైదరాబాద్ కు అక్రమంగా పశువులు తరలిస్తున్న కంటైనర్. 2 వాహనాలను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి రహదారి . కొనుగోలు అనుమతులు లేకుండా మూగ జీవాలు . పశువులు ఒకదానిపై ఒకటి కిక్కిరిసి కట్టివేసి మూగజీవాలకు ఆహారం (.మేత) తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 65 పశువులను చిత్రహింసలకు గురిచేస్తూ తరలిస్తుండడంతో పట్టుకున్నారు. లారీ డ్రైవర్. క్లీనర్. ఎండి ఈసా.మారపాక రాజు .ఎండి అజిత్ అలీ ఖాన్.జియాముద్దీన్. లకావత్ బాలరాజు. సాంబశివుడు. 6 ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా. ఏటూర్ నాగారంకు చెందిన ఎండి ఈసా చర్ల ప్రాంతం చుట్టుపక్కల గ్రామాల వద్ద పశువులను కొనుగోలు చేసి. వాహనాలలో హైదరాబాద్ తరలించి అమ్మకాలు జరుపుతూ లాభాలు అర్జిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు .పశువులను వెటర్నరీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి రాంపూర్ గోశాలకు గోశాలకు తరలించడం జరిగింది. అన్నారు . ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తే ఊరుకునేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామి నాయుడు, భవాని రవికుమార్.

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 3** కర్నూలు జిల్లా లోని అర్ అర్ రెసిడెన్స్ (రాజ భోజనం) హెూటల్ లో జనసేన పార్టీ పాణ్యం నియోజకవర్గ ఇంచార్జి, జనసేన పార్టీ సమన్వయ కర్త, జిల్లా "చిరంజీవి యువత " అధ్యక్షుడు చింతా సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన జిల్లా "చిరంజీవి యువత ఆత్మీయ సమావేశం" జరిగింది, ఈ కార్యక్రమంలో రక్తదాన ప్రదాత, ఎన్నో మార్లు రక్తదానం చేసిన ఎమ్మిగనూరు తాలుకా జనసేన పార్టీ నాయకులు, "మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ సమితి" అధ్యక్షులు బి సి నాగరాజు ని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ప్రముఖ నాయకులు తాతాంశెట్టి నాగేంద్ర, సుంకర శ్రీనివాసులు, వీరమహిళల అకెపాటి సుభాషిని, జాతీయ "చిరంజీవి యువత" అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు, రాష్ట్ర



"చిరంజీవి యువత" అధ్యక్షుడు భవాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు, తదనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 14న "జనసేన పార్టీ" ఆవిరావే దినోత్సవాన్ని అలాగే 24న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ జన్మదిన వేడుకలను ఘనంగా సన్మానించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ రెండు దినోత్సవాలు మన మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ కు, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జనసైనికులకు పండగ లాంటివని కావున పలు రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో తాలుకా జనసేన పార్టీ నాయకులు, "మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ సమితి" అధ్యక్షులు బి సి నాగరాజు మాట్లాడుతూ నా జన్మ మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ కోసం అంకితమని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు క ృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్, జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం.



**కేసముద్రం, మార్చి 03 పల్లె వెలుగు:** కేసముద్రం మండల బిజెపి అధ్యక్షులు ఉప్పునూతుల రమేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల స్వప్నం మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ జ్యోతిబా పూలే సెంటర్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ, భారత పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల నరసింహారెడ్డి, జిల్లా కోశాధికారి ఓలం శ్రీను, మండల ప్రధాన కార్యదర్శులు గాంధీ వెంకట్ రెడ్డి, బోగోజు నాగేశ్వరా చారి, బోనగిరి ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు వేముల సతీష్ రెడ్డి, నాయకులు బచ్చు లక్ష్మీనారాయణ, మల్యాల రాములు, ఖాసీం, వేల్పుల ఐలు, గొట్టం వెంకన్న, బానోత్ రమేష్, బెజ్జం సురేష్, పల్స రవి గౌడ్, ముడావత్ అశోక్, కంచ సురేందర్, సింగంశెట్టి మధు, దాసరి వెంకన్న, జంగిటి అనిల్, బొల్లోజు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇటుకుల బట్టిలపై చర్యలు తీసుకోవాలనీ,







## ఇటుకుల బట్టిలలో 8 మంది కార్మికుల మరణాలపై సమగ్ర విచారం జరిపించాలనీ ,,,,,, సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు ఏఐటియుసి,,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 3** ఎమ్మిగనూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తూన్న ఇటికుల బట్టీలపై చర్యలు తీసుకుని,అదేవిధంగా పనిచేస్తూ మరణించిన 8 మంది కార్మికుల మరణాలపై సమగ్ర విచారణ జరిపించి,బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ సోమవారం రోజు స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటియుసి తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు పట్టణ కార్యదర్శి విజేంద్ర , సహాయ కార్యదర్శి ఎల్లప్ప,శివ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటుకలు బట్టీల యజమానులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారి పక్కన ఇటుకుల బట్టిలు ఏర్పాటు చేయకూడదని నిబంధనలు ఉన్న అందుకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని రహదారిపై వెళ్లే వాహనాలకు బట్టీలు నుంచి వచ్చే కాలుష్యం,మట్టి,పొగ వల్ల ప్రమాదాలు జరిగి ప్రజలు మరణించడం జరుగుతుందని వారు తెలిపారు. ఇటుకులు బట్టి నిర్వహించాలంటే గనులు శాఖ, పరిశ్రమల శాఖ,రెవిన్యూ శాఖ కార్మిక శాఖ,విద్యుత్ శాఖ,అటవీ శాఖ,రవాణా శాఖ ల నుండి అనుమతులు తీసుకోవాలని,ఇక్కడ నిర్వహిస్తున్న బట్టీలకు ఆ శాఖల అనుమతి లేకుండా ఇష్ట సారంగా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ ఇటుకుల బట్టిలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద బీమా,ఇండ్లు సౌకర్యం ,కనీస వసతులు కల్పించకుండా కార్మికులతో పనిచేయుచుకుంటున్నారని వారు తెలిపారు. ఇటుకుల బట్టీలపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన ఏమాత్రం స్పందించడం లేదని,ఇటుకులు బట్టిల వైపు చూడకుండా యజమానులు తహసిల్దార్ కు ఏమైనా నల్ల కవర్లు ఇచ్చారేమోనీ అనుమానాలు వస్తున్నాయాని, కాబట్టి ఇటుకులు బట్టి వైపు కన్నెత్తి చూడం లేదని, ఈ వ్యవహారంలో తక్షణమే తహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు

**వెల్దండ,మార్చ్,04 పల్లె వెలుగు:** వెల్దండ మండలో నారాయణపూర్ గ్రామానికి చెందిన మజ్జిలాల్ అనారోగ్యం తో ఇటీవల మ ృతి చెందారు.ఈ విషయం తెలు సుకున్న తోటి స్నేహితులు సోమవారం మజ్జిలాల్ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.43000 వేలరూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి చక్రవర్తి గౌడ్,ఎండి అలీలుద్దీన్,శంకర్ నాయక్,శ్రీను నాయక్,రమేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి లభ్యం... ఐఐటీ బాబాను అదుపులోకి తీసుకొని, ఆ తర్వాత విడుదల చేసిన పోలీసులు!

ప్రయాగ్‌రాజ్ కుంభమేళా సందర్భంగా ఐఐటీ బాబాగా పాపులరైన అభయ్ సింగ్‌పై రాజస్థాన్ పోలీసులు డ్రగ్స్ కేసు నమోదు చేశారు. ఆయనపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే, ఆయన వద్ద గంజాయి అనుమతించదగిన పరిమితిలో ఉండటంతో కొన్ని గంటల తర్వాత విడుదల చేసినట్లు తెలిపారు. జైపూర్‌లో కొందరు వ్యక్తులతో ఐఐటీ బాబా గొడవకు దిగినట్లు సమాచారం రావడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని ఆయనను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా ఐఐటీ బాబా వద్ద గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో అతనిని అదుపులోకి తీసుకొని, ఆ తర్వాత విడుదల చేసినట్లు వెల్లడించారు. తాను ఎవరితోనూ తగాదాకు వెళ్లలేదని, తన అనుచరులతో పుట్టినరోజు వేడుకలు జరుపుకొంటున్నానని ఐఐటీ బాబా పోలీసులకు తెలిపారు.




హర్యానాకు చెందిన ఐఐటీ బాబా ఐఐటీ బాంబేలో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ పూర్తి చేసినట్లు చెబుతున్నారు. కార్పొరేట్ కంపెనీలో పని చేసిన అతను, ఆ తర్వాత ఉద్యోగం వదిలేశారు. ఈ క్రమంలో ఆధ్యాత్మికం వైపు మరలిన ఐఐటీ బాబా, కుంభమేళాకు రావడంతో పాపులర్ అయ్యారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లాలోని మహిళా ఉద్యోగులకు క్రీడలు నిర్వహించబడును జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు అందరూ తప్పకుండా పాల్గొనాలి.**

**- జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి కె. శిరీష.**



**ములుగు జిల్లా బ్యూరో: మార్చి 3 పల్లె వెలుగు** మార్చి 8 వ తారీఖున అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి ఎస్. ఐఏఎస్ ప్రత్యేక అనుమతితో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో మన జిల్లాలోని అన్ని శాఖల్లో పని చేస్తున్న మహిళా సిబ్బందికి మార్చి 5 %ఃడ% 6 వ తేదీల్లో ఉదయం 10:00 గం. ల నుండి సాయంత్రం 05.00 గం. ల వరకు మహిళా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి కె. శిరీష తెలిపారు. జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో నిర్వహించే ఈ క్రీడలలో భాగంగా షటిల్, టెన్నికాయిట్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, అంత్యాక్షరి, క్యారమ్స్, చెస్, సింగింగ్ వంటి వివిధ ఇండోర్ మరియు ఔట్ డోర్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కావున ములుగు జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ ఈ క్రీడల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఇట్టి క్రీడా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు భారీ ఊరట

**ములుగు జిల్లా బ్యూరో: మార్చి 3 పల్లె వెలుగు** ఇంటర్మీడియట్ విద్యార్థులకు తెలంగాణ సర్కార్ భారీ ఊరట కల్పించింది. రాష్ట్రంలో మంగళవారం నుంచి మొదలవబోతున్న ఇంటర్ పరీక్షలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే ఇంటర్ పరీక్షల్లో ప్రతిసారి విధించే 'ఒక నిముషం ఆలస్యం నియమాన్ని బోర్డు ఈసారి పక్కన పెట్టింది. పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుండగా.. విద్యార్థులు వారికి కేటాయించిన సెంటర్స్ కి ఉదయం 8.45 కే చేరుకోవాలని హాల్ టికెట్స్ లో సూచించారు. అయితే ప్రతి ఏటా విధించే ఒక నిముషం ఆలస్యం నియమం ప్రకారం.. పరీక్ష రాసే విద్యార్థులు ఎవరైనా ఉదయం 9 గంటల తర్వాత పరీక్ష కేంద్రాలకు ఒక నిముషం ఆలస్యంగా చేరుకున్నా లోపలికి అనుమతి నిరాకరించేవారు. బోర్డు విధించిన ఈ నియమం వలన ప్రతి సంవత్సరం వందల మంది విద్యార్థులు పరీక్ష రాయకుండా బాధతో వెనుదిరిగే వారు. పరీక్షలకు ముందురోజు పగలు రాత్రి నిద్ర మానుకొని పరీక్షకు సిద్ధమయిన విద్యార్థులను ఒక నిముషం ఆలస్యం కారణంగా లోపలికి నిరాకరించడం ఏమిటని తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రభుత్వాన్ని నిలదీసేవారు. ఈ నియమంపై విమర్శలు అధికం అవుతుండటంతో ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. ఇకపై విద్యార్థులు 5 నిముషాలు ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించేలా వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా మంగళవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1532 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్టు ఇంటర్ పరీక్షల బోర్డు వెల్లడించింది. పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష జరుగుతున్న సమయంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.

# కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి.

**ఎఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రిపెల్లి మొగిలి డిమాండ్**



**కేసముద్రం, మార్చి 03 పల్లె వెలుగు** మహబూబాబాద్ జిల్లాలో వివిధ క్యారిలలో పనిచేస్తున్న కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలని అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం (ఎఐసిటియు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. సోమవారం మహబూబాబాద్ లో భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కేసముద్రంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని వివిధ రకాల క్వారీల్లో సూపర్ వైజర్లు, మిషన్ ఆపరేటర్లు, మిషన్ హెల్పర్లు, డెరిక్ క్రేన్ ఆపరేటర్లు, డంపర్, టిప్పర్ డ్రైవర్లు, జాకీ లేబర్ తదితర విభాగాల్లో పనిచేస్తున్నారని తెలిపారు. అయితే ప్రమాదకరమైన ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు హెల్మెట్లు, గ్లాసులు, మాస్కులు, సేఫ్టీ షూల వంటి వాటిని ఇవ్వకుండా పనిచేయిస్తున్నారని ఆరోపించారు. ఏదైనా ప్రమాదం జరిగితే కార్మికులకు సరైన నష్టపరిహారం కూడా ఇవ్వడంలేదని ఆరోపించారు. కార్మికుల హక్కులను ఉల్లంఘిస్తూ కార్మిక చట్టాల నిబంధనలను క్వారీల్లో పాటించడంలేదని ఆరోపించారు. కొన్ని క్వారీల్లో బండరాళ్లను పేల్చేందుకు అనుమతి లేకున్నప్పటికీ ఇష్టారాజ్యంగా భారీ పేలుళ్లతో బండరాళ్లను పగులగొడుతున్నారని అన్నారు. దీనివల్ల చుట్టుపక్కల ప్రజల ఇళ్లలోని సామాగ్రి కదులుతూ భయభ్రాంతులకు గురవుతున్నారని, కొన్ని ఇళ్లగోడలకు పగుళు వస్తున్నాయని తెలిపారు. ప్రతి క్వారీలో కార్మికుల రక్షణ చర్యలు తీసుకునే, నిబంధనలను పాటించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే కార్మికుల సమస్యలపై ఎవరికి ఫిర్యాదు చేయాలనేది తెలియకుండా పోతోందని, ప్రతీ క్వారీలో సంబంధిత అధికారి పేరు, సెల్ నెంబరు కనిపించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఆయన వెంట మరో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్ ఉన్నారు.

## సోషల్ మీడియా దేవెందర్ రావు పై అక్రమ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం..

**ములుగు బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి**

**రైతాంగం సమస్యలపై ప్రశ్నించిన ఒక యువ రైతు దేవేందర్ పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ లో అక్రమ కేసులు బనాయించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగజారుడు తనానికి నిదర్శనం..- నిఠరేదాలతో నిజాలు దాగవు..నిలదీసిన వాళ్ళపై కేసులు పెట్టడం దుర్మార్గపు చర్య..**

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 3 పల్లె వెలుగు** ములుగు భిడ్డలపై కేసులు పెట్టేందుకా ఈ ప్రాంత ప్రజలు మిమ్ముల గెలిపించింది.. కేసులకు భయపడేది లేదు..దేవెందర్ రావు కు పార్టీ అండగా ఉంటుంది.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ6 గ్యారంటీలను అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నందుకు మా సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు పెట్టి ఆనందాన్ని పొందడం అనేది కాంగ్రెస్ పార్టీకే చెల్లింది ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టడం పై కేంద్రీకరణ ఆపి ప్రజలకు పథకాలను అందుబాటులోకీ తీసుకురావడానికి ప్రయత్నించాలి అని ఈ సందఠరేగా బడే నాగజ్యోతి గుర్తు చేశారు కేసులకు మా బి ఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ఎవరు భయపడరని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అక్రమాలను అన్యాయాలను ఎప్పటికీ ఎండగడుతూనే ఉంటామని మా సోషల్ మీడియా వారియర్స్ కి రాష్ట్ర బిఆర్ ఎస్ పార్టీ నాయకత్వం మరియు ములుగు బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుంది మా పార్టీ కార్యకర్తలు జోలికి వస్తే సహించేది లేదని ఈ సందఠరేగా ములుగు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి హెచ్చరించారు




## ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలికి వీడ్కోలు సమావేశం నిర్వహణ.








**కేసముద్రం, మార్చి 03 పల్లె వెలుగు** కల్వల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్.జి.టి.గా పనిచేస్తున్న ఒంటెల సుమలత ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన స్పౌజ్ కేటగిరీలో భాగంగా వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మునుగోడు ప్రాథమికోన్నత పాఠశాలకు బదిలీ అయిన సందఠరేగా నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి కె.యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సుమలత మేడం విద్యార్థులకు ఎంతో ప్రేమతో విద్యా బుద్ధులు నేర్పించమే కాకుండా, సలభంగా అర్థమయ్యే విధంగా బోధిస్తూ గ్రామస్థుల మన్ననలు చూరగొన్నదని అభినందించారు. మేడంకు ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, కార్యక్రమ అధ్యక్షుడు కళ్ళెం వీరారెడ్డి, అన్ని రకాల వ ృత్తులను తయారు చేసే గొప్ప వ ృత్తి ఉపాధ్యాయ వ ృత్తి అని నరేందర్ అభిప్రాయం పడ్డారు. మేడం దిగువ మధ్యతరగతి నుండి ఈస్థాయికి రావడం మన ఉపాధ్యాయ వ ృత్తికే గర్వ కారణం అని అన్నారు. ఈ సందఠరేగా పాఠశాలలోని 70మంది విద్యార్థులకు సహ ృదయంతో పరీక్ష ప్యాడ్ లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపి, స్వరూప, హరిక ృష?, క ృష?, శ్రీదేవి, మోహనక ృష?, రమ, జ్యోతి పాల్గొన్నారు.

# వివాహ విందు కార్యక్రమానికి హాజరైన మాజీ గ్రంథాలయ చైర్మన్ కోరిక గోవింద నాయక్

**నూతన దంపతులను ఆశీర్వాదించిన , మాజీ చైర్మన్ తోట రమేష్, లక్ష్మణ్ రావు**





**ములుగు జిల్లా బ్యూరో : మార్చి3, పల్లె వెలుగు** మంగపేట మండలం కమలాపుర్ గ్రామానికి చెందిన లిచుక్క లలిత %ఃడ% సామెల్(లేటు) కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమం జరగగా ఈ రోజు మధ్యాహ్నం మంగ పేట్ మండలం కమలా పూర్ గ్రామంలో జరగగా ఈ వివాహ విందు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులైన సోనీ : రిసన్ లను ఆశీర్వదించి నూతన దంపతులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు ఈ వివాహ విందు కార్యక్రమానికి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ పోరిక గోవింద్ నాయక్ నాయక్ తో పాటు పిఎసిఎస్ మాజీ చైర్మన్ తోట రమేష్ ఏ పి ఏ సి ఎస్ డైరెక్టర్ సిద్ధం శెట్టి లక్ష్మణ్ రావు గారు సీనియర్ నాయకులు పి. సత్య నారాయణ రావు,గుగులోత్ తిరుపతమ్మ, ఎల్ శ్రీనివాస రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తోటి ఫోటోగ్రాఫర్ బండారు శ్రీనివాస్ కి ఆర్థిక సహాయం.



**కేసముద్రం, మార్చి 03 పల్లె వెలుగు:** కేసముద్రం మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బండారు శ్రీనివాస్ గత వారం రోజుల క్రితం పక్షవాతం బారిన పడగా సోమవారం కేసముద్రం ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ మిత్ర బ ృందం సీనియర్ ఫోటోగ్రాఫర్స్ అనుమాన కుమార్, షేక్.అఫ్జల్ ల ఆధ్వర్యంలో రూ.17 వేల 500 లను అందజేసి, ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్ర నరేష్ రెడ్డి, కరా?కర్, సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వాదించిన పోరిక గోవింద్ నాయక్ .



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 3 పల్లె వెలుగు:** సోమ వారం.గోవిందా రావు పేట మండలం గోవిందా రావు పేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ అల్లం నేని హన్మంత రావు గారి కుమారుడి గారి వివాహ విందు కార్యక్రమం. ఈరోజు మండల కేంద్రము సమీపంలోని గార్డెన్ లో జరగగా ఈ వివాహ విందు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులైన %ళి%చి.అరవింద్ : చి.ల.సౌ దివ్య%రి%లను ఆశీర్వదించి నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లి పోరిక గోవింద్ నాయక్ గారు.

## తాటి చెట్లను నరికితే ఊరుకునేది లేదు





**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి3 పల్లె వెలుగు:** తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ అనుమతి లేకుండా మల్లంపల్లి గ్రామంలో పలుచోట్ల తాటి మరియు ఈత చెట్లను నరికి వేస్తున్నారు. తాటి మరియు చెట్లను నరుకుతే చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. జిల్లాలో తాటి ఈత చెట్టను నరికిన వారిపై సెక్షన్ 27 ఆప్కారి చట్టం 1968 ప్రకారం నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులను కోరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు లే అవుట్ల పేరుతో తాటి ఈత చెట్లను ఇష్టారాజ్యంగా నరికి వేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంపై జిల్లాలో ప్రతి గ్రామంలో రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గీత కార్మికులకు ప్రభుత్వం అవగాహన కల్పించాలని వేడుకున్నారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా తాటి మరియు చెట్లను నరికిన వెంటనే స్పందించాలని కోరారు

# మున్సిపాలిటీ కార్మికురాలిపై

# దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి.

### సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు

**కేసముద్రం, మార్చి 03 పల్లె వెలుగు** విధి నిర్వహణలో భాగంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం ఎస్సీ కాలనీలో విధులు నిర్వహిస్తున్న కొమ్ము యాదమ్మపై చెప్పుతో దాడి చేసి గాయపరిచిన సింగారపు కవితను తక్షణమే అరెస్టు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్ డిమాండ్ చేశారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ కార్యాలయం ముందు సిఐటియు అనుబంధ మున్సిపాలిటీ కార్మికుల మండల అధ్యక్షులు జాటోత్ మంగీలాల్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నాకు సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్ లు పాల్గొని మాట్లాడుతూ గతంలో కూడా మున్సిపాలిటీ కార్మికులపై కవిత దురాషేలాడిన సంఘటన లు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కవితపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సింగారపు యాకమ్మ, కుమారస్వామి, రాజు, శంకర్, కృష?, ప్రశాంత్, బిర్రు కనకలక్ష్మి, టేకుల శ్రీనివాస్, సుంచు శ్రావణ్, లింగాడపు యాకయ్య, కొమ్ము భాస్కర్, తేళ్ల సంజీవ, దుర్గం వెంకన్న, కొంగర సౌందర్య, కవిత, లక్ష్మి, సత్తమ్మ, కే.యాకమ్మ, బానోతు వీరన్న, పట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే సంజీవ రెడ్డి



**మనూరు మండల్ మార్చ్ పల్లె వెలుగు** నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల గ్రామ నివాసి మేత్రి సాల్మన్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం %జవీ=ఖీ% చే 40.000 రూపాయలను లబ్ధిదారులకు అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో గ దిగాంబర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ, నర్సింహ రెడ్డి మాజీ సీడీసీ చెర్మైన్,రమేష్ చౌహాన్, సిద్దారెడ్డి ఖేడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,పాండురంగ రెడ్డి,రవీందర్ మాజీ ఎంపీటీసీ,తదితరులు పాల్గొన్నారు

# రైతుల సమస్యలు పరిష్కరించాలని ఎఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత.

**కేసముద్రం, మార్చి 03 పల్లె వెలుగు** అఖిల భారత రైతు కూలీ సంఘం కేసముద్రం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో సోమవారం రైతులకు బోనస్ తో పాటు ఇతర సమస్యలు పరిష్కరించారని కోరుతూ సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బండారు ఐలయ్య, జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరిధాన్యం క్వింటాలు రూ.500 చొప్పున బోనస్ లు చెల్లిస్తామని చెప్పి కొద్ది మంది రైతులకే ఇచ్చారు. సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని దొడ్డు వడ్లకు ఇవ్వమని




చెప్పడమంటే రైతులను మోసం చేసినట్లేనన్నారు. ఇప్పటికైనా అన్ని రకాల వడ్లకు బోనస్ లు వెంటనే ఇవ్వాలని, 2 నెలల క్రితం అమ్మిన రైతులకు బోనస్ లు నేటివరకు వేయకపోవడం రైతుల పట్ల పూర్తిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచి, ఎంఎస్ స్వామి నాథన్ కమీషన్ సిఫారసులను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, కొట్టం అంజయ్య, బ్రహ్మాచారి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అధిక ధరను అరికట్టి. రైతులకు సకాలంలో అందించాలి.

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎండి అంజాద్ పాషా.



**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** ములుగు జిల్లాలో యూరియా అధిక ధరను అరికట్టి. సకాలంలో వరి పంట ఇతర రైతులకు వెంటనే అందించాలని. ములుగు జిల్లా వ్యవసాయ అధికారికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈరోజు. ఈ సందరరేగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ ములుగు జిల్లాలో అధిక వర్షాల వలన గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ సుమారు 40 వేల ఎకరాలలో వరి సాగు అయిందని. మొక్కజొన్న ఇతర పంటలు వేయడం మూలంగా యూరియా అవసరం రైతాంగానికి ఎక్కువ అయిందని. రైతాంగం బలహీనత ఆసరా చేసుకొని ఎక్కువ ధరకు సుమారు 300 నుండి 350 వరకు యూరియా వస్తాకు అమ్ముతున్నారని అన్నారు. కావున ములుగు జిల్లా రైతాంగను యూరియా సరఫరా చేసి రైతాంగమునకు సకాలంలో యాసంగి రైతులకు ప్రభుత్వ ధరకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు రైతు సంఘం నాయకులు. మోడం రాజమౌళి పోతిరెడ్డి సాంబయ్య మామిడి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలి.









**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి.**
**వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు.**
**రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి.**
**యాసంగి సాగు నీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కానారేన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

**ములుగు జిల్లా బ్యూరో: మార్చి 3 పల్లె వెలుగు**
యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కానారేన్స్ సమావేశంలో

కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జనసేనలోకి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే...

# పవన్ కల్యాణ్ గ్రీన్ సిగ్నల్

### నేడు మంగళగిరి వచ్చిన పెండెం దొరబాబు, ఆయన కుటుంబ సభ్యులు జనసేన ప్రధాన కార్యాలయంలో పవన్ తో భేటీ పార్టీలో చేరే విషయంపై చర్చ మార్చి 14న జనసేన ఆవిరావే సభలో పార్టీ కండువా కప్పుకునే అవకాశం

ఇవాళ పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు తన కుటుంబ సభ్యులతో సహా జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. పెండెం దొరబాబు, ఆయన కుటుంబ సభ్యులు ఇవాళ మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయానికి వచ్చారు. ఈ సందరరేగా పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. జనసేన పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నానని పెండెం దొరబాబు చెప్పగా, పవన్ కల్యాణ్ అందుకు ఆమోదం తెలిపారు. ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన ఆవిరావే సభలో దొరబాబు జనసేన కండువా కప్పుకుంటారని తెలుస్తోంది. పెండెం దొరబాబు 1999లో బీజేపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 1999 ఎన్నికల్లో ఓటమిపాలైన ఆయన... 2004 ఎన్నికల్లో గెలుపొందారు. 2009లో బీజేపీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చారు. రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైసీపీలోకి వచ్చారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే 2024 ఎన్నికల్లో దొరబాబుకు వైసీపీ టికెట్ ఇవ్వలేదు. ఆయన స్థానంలో వంగా గీతకు టికెట్ ఇవ్వగా... ఆమె పవన్ కల్యాణ్ చేతిలో ఓడిపోయారు.




## ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో గాదె శ్రీనివాసులు నాయుడు గెలుపు



ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానం ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగిసింది. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మ ఓటమిపాలయ్యారు. గాదె శ్రీనివాసులు నాయుడు కౌంటింగ్ తొలి రౌండ్ నుంచి ముందంజలో ఉన్నారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానం నుంచి 10 మంది పోటీ చేయగా, ఎలిమినేషన్ లో 8 మంది పోటీ నుంచి నిష్క్రమించారు. చివరికి శ్రీనివాసలు నాయుడు, రఘువర్మ మిగలగా... రెండో ప్రాధాన్యత ఓట్ల సాయంతో శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్ (10,068) సాధించి విజయం అందుకున్నారు.

**వైసీపీపై మండిపడిన అచ్చెన్నాయుడు** కాగా, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాముసీఎం చంద్రబాబు సూచన మేరకు నడుచుకున్నామని... తొలి ప్రాధాన్యత ఓటు రఘువర్మకు, రెండో ప్రాధాన్యత ఓటు శ్రీనివాసులు నాయుడుకు వేయాలని చంద్రబాబు సూచించారని వివరించారు. టీడీపీ రఘువర్మ, శ్రీనివాసులు నాయుడు ఇద్దరినీ బలపరిచిందని స్పష్టం చేశారు. కానీ వైసీపీ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ ముసుగులో పోటీ పెట్టిందని విమర్శించారు. అటు పట్టభద్రుల ఎన్నికల్లో పీడీఎఫ్ ముసుగులో నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com